తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 28 -05-2024 పేజీ :-20

## రూ.15 లక్షలకే నీ ఎకరం భూమిస్తవా..!

- కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములివ్వగలడా
- లగచర్లకో న్యాయం.. నిమ్జ్ బాధితులకు మరో న్యాయమా?
- ప్రజా పాలనంటే ప్రజలపై, ప్రజా నాయకులపై నిర్బంధాలా
- నిమ్జ్ భూ బాధితులకు మార్కెట్ ధరపై మూడింతలు అదనంగా ఇవ్వాలి
- ప్రతి ఎకరాలకు 120 గజాల ఇంటి స్థలమివ్వాలి
- లేదంటే మా భూముల్లో పారిశ్రామిక వేత్తలే కాదు...
- సీఎం రేవంత్‌రెడ్డి వచ్చినా అడుగుపెట్టనీయం
- సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట నిమ్జ్ బాధితుల ధర్నాలో
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

9లో



## 90 శాంతం ధాన్యం సేకరణ పూర్తి

- 15 రోజుల ముందే రుతుపవనాలు
- భూ భారతి చట్టం పై అవగాహనా పెంచాలి
- నకిలీ విత్తనాలపై అవగాహనా కల్పించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నాగర్ కర్నూల్, మే 27 ప్రజా జ్యోతి హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి ఉప ముఖ్యమంత్రి,మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు,ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఉన్నతాధికారులు,అన్ని జిల్లా కలెక్టర్లులతో కలిసి వరి సేకరణ,ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి,ముందస్తు రుతుపవనాలు తదితర విషయాలపై పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ భవనం నుండి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవ సహాయం, సంబంధిత శాఖల అధికారులుపాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు వచ్చాయాని, గతంలో లేని విధంగా ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్

మిగతా 2లో

### ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో

## కలెక్టర్‌లు కీలక పాత్ర పోషించాలి

- పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది
- ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలి
- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి
- మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా
- జూన్ 3 నుండి జూన్ 20 వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి
- నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలి
- వానాకాలం ముందస్తు సాగు రైతులను సన్నద్ధం చేయాలి
- వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు
- అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతుల పంట వివరాలు సమర్పించాలి
- ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

9లో



## బీఆర్ ఎస్వీ నాయకులపై కేసు నమోదు

**-కోర్టుకు హాజరైన బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షుడు సందీప్ రెడ్డి**

**-మరో ముగ్గురు బిఆర్ఎస్వి నాయకులు**

**తాండూర్ మే 27 ప్రజా జ్యోతి :** గతేడాది ఆగస్టు1 న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పిలుపుమేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. దీంతో అప్పట్లో తాండూరు పట్టణ పోలీసులు బిఆర్ఎస్వి తాండూర్ పట్టణ అధ్యక్షుడు పట్లోళ్ళ సందీప్ రెడ్డి, అధికార ప్రతినిధి దత్తత్రేయ, యువ నాయకులు నర్సింహా, వినోద్ కుమార్ లపై కేసు నమోదు చేశారు. దీంతో మంగళవారం రోజు అట్టి కేసు విషయమై తాండూరు మున్సిఫ్ కోర్టు లో హాజరు అయినట్లు బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షుడు పట్లోళ్ళ సందీప్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు చేశామని ఉద్యమకారులకు కూడా ఈ ప్రభుత్వంలో సరైన న్యాయం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేయనున్న సంక్షేమ పథకాలను అమలు పరచాలని కోరుతూ ఉద్యమాలు చేస్తే మా పైన కేసులు నమోదు చేస్తారా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన 100 రోజులలోపే పేద ప్రజల కోసం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారని చెప్పారు. ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలలో మహిళల కు నెలకు రూ 2,500ల రూపాయలు,చదుకున్న మహిళాలకు స్కూటీలు,రూ 500 లకే గ్యాస్ సిలిండర్, ఋణ మాఫీ వంటి పథకాలను అందరికి అమలు చేయాలంటూ ప్రశ్నించినందుకు ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. అధికారంలో ఎప్పుడు కాంగ్రెస్సే ఉంటుందనేది కలలు కంటున్నారని గుర్తు చేశారు. ప్రజల తీర్పు ఎప్పుడూ ఎటువైపు ఉంటుందో కూడా తెలియని పరిస్థితులు నేడు ఉన్నాయన్నారు. మళ్లీ రాష్ట్రంలో బిఆర్ఎస్ కే అధికారం కట్టబెట్టడం ఖాయమన్నారు. మాపై అనవసరంగా కేసులు నమోదు చేసి కోర్టుకు రప్పించడం సరైంది కాదని పేర్కొన్నారు. తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నాయకత్వంలో మరిన్ని ఉద్యమాలు చేయక తప్పదని హెచ్చరించారు.





## కొమ్మూరిని పరామర్శించిన చేర్యాల మండల నాయకులు

**చేర్యాల మే27(ప్రజాజ్యోతి):** జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి కొద్దిరోజుల క్రితం ప్రమాదవశాత్తు కాలికి గాయం తగలడంతో హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని చేర్యాల మండల నాయకుల బృందం కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని కలిసి పరామర్శించారు.అనంతరం వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం,చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ కృష్ణన్, రాంపూర్ మాజీ సర్పంచ్ రంగు శివశంకర్ గౌడ్, నల్ల పోచమ్మ టెంపుల్ చైర్మన్ గూడేపు మహేష్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బైరగోని భాను ప్రకాష్ గౌడ్,చేర్యాల మండల యువజన కాంగ్రెస్ కీలక నాయకులు ఆరుట్ల వినీత్ బాబు మరియు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వడ్లకుప్పను ఢీకొని వ్యక్తి మృతి

**జగదేవపూర్: మే 27(ప్రజాజ్యోతి) :** వడ్ల కుప్పను వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మునిగడప గ్రామ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ..జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన ఎర్రోళ్ల బాల్ నర్సయ్య (52) అనే వ్యక్తి గత రెండు నెలలుగా కొండపోచమ్మ ఆలయం వద్ద వాచ్ మెన్ గా పని చేస్తున్నారు. కాగా సోమవారం తన స్వగ్రామమైన ఇటిక్యాలకు వచ్చారు. రాత్రి తిరిగి టివిఎస్ పై కొండపోచమ్మకు వెళ్లుతున్న క్రమంలో మునిగడప పెట్రోల్ బంకు సమీపంలో రాగానే రోడ్డుపై వడ్ల కుప్పను ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు . కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.

## త్యాగమూర్తి మాత రమాబాయి

**హుస్నాబాద్, మే 27 (ప్రజా జ్యోతి):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉన్నత శిఖరాలు అధిరోహించుటకు అతని భార్య రమాబాయి ఎంతో త్యాగం చేసిందని జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. మంగళవారం మాత రమాబాయి అంబేద్కర్ 90వ వర్ధంతి సందర్భంగా హుస్నాబాద్ దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి లింగమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అతి చిన్న వయసులోనే వివాహం జరిగి అంబేద్కర్ భార్యగా అడుగుపెట్టిన రమాబాయి చిన్ననాటి నుండే ఎన్నో కష్టాలను అనుభవించిందని అన్నారు. ఆయనకు అడుగడుగునా తోడుగా ఉండి తన జీవితాన్ని పణంగా పెట్టి ఆయన అభివృద్ధిలో పాల్పడిందని కొనియాడారు. ఆమె త్యాగాన్ని నేటితరం ఆదర్శంగా స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, మాజీ కౌన్సిలర్ గాదెపాక రవీందర్, జన జాగృతి వ్యవస్థాపకులు ముక్కెర సంపత్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు కందే సుధాకర్, ఎంఈఎఫ్ నాయకులు గసికంటి హరికిషన్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొలుగూరి అశోక్, నాయకులు ఎనగందుల వెంకటస్వామి, పొన్నాల వినోద్ కుమార్, కిష్టయ్య, కోటి దేవన్న, బత్తుల మల్లయ్య, బిక్యా నాయక్, బిల్లా సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# 90 శాతం ధాన్యం సేకరణ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని, ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిన సందర్భంగా అధికారులను కలెక్టర్లను అభినందించారు.రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారిందని,ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12,184 కోట్లు చెల్లించామని, గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని,చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు ప్రచారంలోకి వస్తున్నాయని కొన్ని చోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు కూడా జరుగుతున్నాయని,అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.కలెక్టర్లు ఎప్పట కప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలని, వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వాలని,చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించాలని, మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉందని, సీజన్ ముందు రావడంతో వ్యవసాయ %శ్రీ%అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రైతులకు విత్తనాలు,ఎరువులు సిద్ధంగా ఉన్నాయి,పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి, నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టాలని,నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలని, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలవారిగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించు- కోవాలని కలెక్టర్లకు సూచించారు. భూభారతి పేద రైతులకు చుట్టం,భూభారతిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి. భారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయాలని జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని,ఇందిరమ్మ ఇండ్లు చాలా కీలక మని, క్షేత్రస్థాయిలో బాగా జరగాలంటే అది కలెక్టర్ల చేతిలోనే ఉందని,మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ వేసి,మేస్త్రీ చార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలని,ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేసి,ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటుకు రుణాలు అందించాలని.క్షేత్ర స్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించాలని,ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో టెక్నాలజీని వినియోగించు ఈ %అవశ్రీఖ%29,30 తేదీల్లో జిల్లాల ఇంచార్జ్ మంత్రులు సంబంధిత జిల్లాల్లో పర్యటించా లని,జూన్ 1 నాటికి పూర్తి నివేదిక అందించాలి,జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించా లని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా తనతోపాటు అదనపు కలెక్టర్లు,జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని అన్నారు. గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పర్యవేక్షిస్తూ,జిల్లాలో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ ముఖ్యమంత్రి కి వివరించారు.జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సేకరించి,మిల్లులకు తరలించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని వరి ధాన్యం తరలించేందుకు అవసరమైన లారీలను, హమాలీలను ఏర్పాటు చేశామని,కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులను ఏర్పాటు చేయడంతో పాటు అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా లోని నాగర్ కర్నూల్,కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు పూర్తి అవగాహన కల్పించి పనులు జాప్యం లేకుండా చర్యలు చేపట్టామని,లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో మొదటి విడత డబ్బులను జమ చేయడం జరిగిందని ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగానే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేశామని.జిల్లాలో ఋతుపవనాలు ముందుగా వచ్చినందున రైతాంగం వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారని, రైతులకు ఎరువులు, విత్తనాలు అందించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకున్నామని,జిల్లాలోని రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయానికి అవసరమైనా ముందస్తు ఏర్పాట్లలో వ్యవసాయ శాఖ నిమగ్నమైనట్లు తెలిపారు. రైతులందరు భూభారతి చట్టంపై అవగాహన పెంచడం కోసం జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, భూ భారతి చట్టంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించామని,నాగర్ కర్నూల్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన పెంట్లవెల్లి మండలంలో భూ భారతి చట్టాన్ని అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు -రేషన్ కార్డులు ఇవ్వాలి

**చేర్యాల మే 27(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుగా నిరుపేదలకు ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇవ్వాలని %జావీ% జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం రోజున చేర్యాల పార్టీ కార్యాలయం లో పార్టీ మండల కమిటి సభ్యులు నాగపూరి కనకయ్య అధ్యక్షతన జరిగిన మండల కమిటి సమావేశానికి మల్లారెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తల పేర్లనే ఎంపిక చేస్తున్నారని గ్రామంలో పూర్తిగా నిరుపేదల ను గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదని అధికారం చేపట్టి రెండవ సంవత్సరం కావస్తున్న ఎన్నికల ముందు ప్రకటించిన మ్యానిఫెస్టో లోని వాగ్దానాలను ఇంతవరకు అమలు చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదని ఆయన అన్నారు. ప్రజలకు ఆశలు చూపి మభ్యపెట్టకుండా అర్హులైన పేద వారందరికీ ముందుగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వెంటనే ఇచ్చి ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.ఈ లబ్ధిదారుల ఎంపికలో అవినీతికి తావు లేకుండా రాజకీయాల కతీతంగా లబ్ధిదారుల లిస్టును ఫైనల్



చేయకుంటే రాబోయే రోజుల్లో నిరుపేదలను ఏకం చేసి నిరుపేదలకు ఇండ్లు మంజూరయ్యేంతవరకు పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ప్రతి గ్రామంలో ఇండ్లు లేని రేషన్ కార్డులు లేని నిరుపేదలందరూ ఏకం కావాలని కాంగ్రెస్ అధికార పార్టీ చేస్తున్న అవినీతిని అడ్డుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తి రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, మండల కార్యదర్శి బండకింది అరుణ్, మండల కమిటీ సభ్యులు నాగపూ రి కనకయ్య, గొర్రె శ్రీనివాస్, ఎండీ కరీం, స్వర్గం శ్రీకాంత్, సుర్వ తిరుపతి, దొండకాయల సంపత్,తదితరులు పాల్గొన్నారు



## మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

**కూకట్ పల్లి, మే 27 (ప్రజా జ్యోతి) :** మేడ్చల్ జిల్లా జర్నలిస్టులకు తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ కోరింది. ఈ మేరకు మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి కి సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, కార్యదర్శి వెంకట్రాంరెడ్డి లు వినతిపత్రం అందజేశారు. జూన్ 9, 10 వ తేదీలలో శిక్షణ తరగతులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 50 మంది జర్నలిస్టులకు నాంపల్లిలోని మీడియా అకాడమీ భవనంలో శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెండు రోజులపాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు పలువురు ప్రొఫెసర్లతో, సీనియర్ జర్నలిస్టులతో తరగతులు జరుగుతాయని అన్నారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనాలను మీడియా అకాడమీ ఏర్పాటు చేస్తుందని స్పష్టం చేశారు. రెండు రోజులు శిక్షణ పొందిన వారికి మీడియాకాడమీ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను కూడా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అధ్యక్షులు ఎంఏ కరీం, ఉప్పల్ నియోజకవర్గం యూనియన్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు తిరుపతి రెడ్డి, నరోత్తం రెడ్డిలు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి సునీత మహేందర్ రెడ్డి, గద్వాల విజయలక్ష్మి ఆహ్వానించిన గాదే శివ చౌదరి



**కూకట్ పల్లి, మే 27 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ దీన్ దయాల్ నగర్ కాలనీ లో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గా దేవి దేవాలయంలో శ్రీ దుర్గా దేవి మాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ సునీత మహేందర్ రెడ్డి దంపతులను, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి ని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి వారి నివాసంలో మర్యాదపూర్వం కలిసి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దీన్ దయాల్ నగర్ కాలనీ అధ్యక్షుడు పాత విజయభాస్కర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ హరి ప్రసాద్ నాయుడు, కాలనీ వాస్తవ్యులు, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగర్ ఫ్లైఓవర్‌ను వెంటనే పునర్నిర్మానం చేపట్టాలి

**సంచాలన్ భవన్ లో రైల్వే డివిజనల్ మేనేజర్ గోపాలకృష్ణ కు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ వినతి**

**బాలానగర్, మే 27 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతే నగర్ డివిజన్ లాల్ బహదూర్ శాస్త్రి నగర్ లో సోమవారం ఫ్లై ఓవర్ నీ అనుకొని ఉన్న మెట్ల పై నుండి దిగే క్రమంలో ఇద్దరు వ్యక్తులు మెట్ల యొక్క స్లాబులు పెచ్చులు ఊడి గాయపడిన విషయం తెలిసిందే. మంగళవారం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హైడ్రా అధికారులకు, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ కి విషయం పై ఫిర్యాదు చేశారు. హైడ్రా అధికారులు ఫ్లైఓవర్ వద్దక్ను చేరుకొని కుంగి పోయి ఉన్న మెట్ల మార్గాన్ని కూల్చివేసే పనులను కార్పొరేటర్ దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం ప్రకన ఉన్న ఎం ఎం టి ఎస్ రైల్వే స్టేషన్ కి వెళ్లడానికి దారి మూసి వేయడంతో రైల్వే ప్రయాణికులు మెట్రో రైల్ దిగిన తర్వాత ఫతేనగర్ కు వచ్చే దారి లేక మళ్ళీ ఫ్లైఓవర్ ఎక్కి నడుచుకుంటూ వెళ్లే క్రమంలో తరచుగా ఇటువంటి యాక్సిడెంట్లు జరుగుతున్నాయని ప్రజలు, బస్తీవాసులు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకొని వెళ్లారు. వెంటనే కార్పొరేటర్ మండల సతీష్ గౌడ్ స్థానికులని వెంటబెట్టుకొని సికింద్రాబాద్లోని సంచాలన్ భవన్లో రైల్వే డివిజనల్ మేనేజర్ సికింద్రాబాద్ జోన్ గోపాల కృష్ణ ని కలిసి వినతి పత్రం ఇచ్చి సమస్యను వివరించామని అన్నారు. అతి త్వరలో ఫతేనగర్ ఫ్లై ఓవర్ పై త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటామని అధికారి హామీ ఇచ్చారు. అనంతరం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఆనాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో ఫతేనగర్ ఫ్లైఓవర్ కి నిధుల మంజూరు తో పాటు రైల్వే అనుమతులకు రైల్వే ఫీజులు కూడా చెల్లించి కాంట్రాక్టర్ ని కూడా కేటాయించడం జరిగిందని అన్నారు. దానిలో భాగంగా ల్యాండ్ ఆక్టివేషన్ అవార్డు కూడా పాస్ చేపించామని, కాబట్టి ఇకనైనా ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని భవన యజమానులకు వారి యొక్క రుసుము చెల్లించి త్వరగా ఫతేనగర్ ఫ్లై ఓవర్ పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు కంచి బిక్షపతి, అఫ్జల్ ముజ్జు, బద్రి, శంకర్, సాగర్, కృష్ణ, బసవరాజు, అరుణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఫతేనగర్ ఫ్లైఓవర్ నాణ్యత పై అధికారులతో చర్చించిన బండి రమేష్

**కూకట్ పల్లి, మే 27 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ రైల్వే స్టేషన్ దగ్గరలోని ఫ్లైఓవర్ స్టెప్స్ సోమవారం సాయంత్రం ఒకసారిగా కుప్ప కూలిపోయాయి. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానికులు చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా ఘటనా స్థలాన్ని కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ మంగళవారం ఉదయం పరిశీలించారు. ఘటనకు సంబంధించిన వివరాలను స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఈ విషయమై మాట్లాడారు. బాధితులకు చికిత్స కోసం తగిన సహాయం వెంటనే అందించవలసిందిగా సూచించారు. ఈ వంతెన నాణ్యత, మెట్ల పునర్నిర్మాణం పైన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా




రమేష్ మాట్లాడుతూ ఈ బ్రిడ్జి పనులు చేయాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూరజ్ తివారి, నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కుక్కల రమేష్, యూసఫ్, బాకీ, అరుణ్, కిట్టు, హమీద్, ఎజాజ్, శ్రీను, రాజ పటేల్, చంద్రశేఖర్, మధు, రమణ, భరత్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావం

**కుత్బుల్లాపూర్ మే 27(ప్రజా జ్యోతి):** గత 30 సంవత్సరాల నుండి కళనే నమ్ముకుని జీవనం సాగిస్తూ, తెలంగాణ ఉద్యమంలో 20 సంవత్సరాల పాటు ఎనలేని కృషిచేసి తెలంగాణ రావడంలో ప్రధాన భూమిక వహించింది కళాకారులని పలువురు నేతలు అన్నారు, కొమురవెల్లి లోని హెూటల్ వన్ లో జరిగిన తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ సమావేశంలో వివిధ రంగాల కళాకారులు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా కలకు జీవం పోస్తూ ఎవరికి వారికి జీవిస్తున్న మనం ఇప్పుడు ఒకటై ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కళాకారులకు ఎటువంటి చేయూతలేదని ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మా కళాకారులను ఆదుకోవాలని వారి కుటుంబాల్లో వెలుగు నింపాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు, తీర్మానాలు ప్రభుత్వం ఒక్కొక్క కళాకారునికి 500 గజాల భూమిని కల్పించాలి, కళాకారులకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలి, వృద్ధ కళాకారులకు పెన్షన్లు ఇవ్వాలి, కళాకారులకు గుర్తింపు కార్డులు ఇస్తూ ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించాలి, కళాకారులకు ఆరోగ్య భీమా ఇస్తూ ఇన్సూరెన్స్ కార్డులు మంజూరు చేయాలి,ఈ



సందర్భంగా తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ కమిటీని ప్రకటించడం జరిగింది అధ్యక్షుడిగా పత్తిపాటి రమణాకర్,ప్రధాన కార్యదర్శిగా సత్తార్ బాయ్,కోశాధికారిగా గజ్వేల్ వేణు, ఉపాధ్యక్షులుగా జిఎల్ నాందేవ్, ఫోక్ ఇండస్ట్రీ సలహాదారులుగా దరువు అంజన్న, మిట్టపల్లి సురేందర్, అంతడుపుల నాగరాజ్, అభినయ శ్రీనివాస్, కోదారి శీను, అంబటి వెంకన్న, బైరాగి మోహన్, కళాంజలి రాజేష్, దత్తాత్రేయ, చికోడు నరసింహులు, కాదూరి గణేష్,వస్పరి విష్ణు, కాపర్తి మల్లికార్జున్ ఉన్నారు, కోర్ కమిటీ సభ్యులుగా జడల రమేష్,మాట్ల తిరుపతి, శంకర్ బాబు, వడ్లకొండ అనిల్, బుర్ర సతీష్, పొద్దుపొడుపు శంకర్, మాంకాల ప్రసాద్, మల్లిక్ తేజ,పాత శ్రీధర్, ల గణ శ్యామ్, బుర్ర నటరాజ్, ఓరుగంటి శేఖర్, కోడం సంతోష్, తేలు విజయ, వినోద్, విజువల్ శ్రీనివాస్ తదితరులను ఎన్నుకున్నారు



## అల్లాపూర్ నుండి మల్లిఖార్జున పల్లి వరకు రోడ్డు వెడల్పు

**చేయాలి. ముని పల్లి మే 27(ప్రజా జ్యోతి):** ముని పల్లి మండల పరిధిలోని ఆల్లాపూర్ నుండి మల్లిఖార్జున పల్లి వరకు రోడ్డు వెడల్పు చేయాలి అని ఆ గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.గత 40 సంవత్సరాల కిందట చిన్న పాటి బండ్ల బాటను మెటల్, బీ టీ రోడ్డుగా ప్రభుత్వము మార్చటము జరిగిందని అప్పటి నుండి ఇప్పటి వరకు ఈ రోడ్డు వెడల్పు చేయడం జరుగలేదని గ్రామాల్లో గత 10 సంవత్సరాల కాలం నుండి ద్విచక్ర వాహనాలు,ట్రాక్టర్లు,కార్లు రక రకాల వాహనాల సంఖ్య,రద్దీ పెరుగుతుందని చెప్పుతున్నారు.ఈ ప్రాంతము ద్వారా సింగూరు,జోగిపేట, పుల్కల్ ,రాయికో డు,ఝరాసంగం, నారాయణ ఖే డ్,బీదర్ ,ముని పల్లి తదితర గ్రామాలకు ప్రజలు నిరంతరము ప్రయాణము చేస్తున్నారని అంటున్నారు.రోడ్డు కు ఇరువైపులా సమాంతర స్థలము లేదని ,అలాగే ముండ్ల చెట్లు భారీగా పెరుగుతున్నాయని వీటి గురించి ఎవరు పట్టించు కోవటము లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎదురెదురుగా ఆటోలు,ట్రాక్టర్లు,బస్సులు వస్తే ప్రక్కకు తప్పు కోవటానికి ఏటువంటి స్థలము లేదని అంటున్నారు.దీంతో పలు సార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి అని అంటున్నారు .సంభందిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు విస్తీర్ణాన్ని,ప్రక్కన గల ముళ్ళ పొదలను తీయించాల నీ ప్రజలు కోరుతున్నారు.

## పెరిగిన ఓరియంటల్ ట్రైమెక్స్ లిమిటెడ్ ఆర్థిక వృద్ధి రేటు

**హైదరాబాద్, మే 27 (ప్రజా జ్యోతి) :** దేశంలోని ప్రముఖ ప్రాసెసర్, సహజ రాళ్ల వ్యాపార దిగ్గజం ఓరియంటల్ ట్రైమెక్స్ లిమిటెడ్ గత మార్చి ముగిసిన క్యూ 4, ఎఫ్.వై 25 ఆర్థిక ఫలితాలలో ప్రతిబింబించే విధంగా తన వ్యాపార కార్యకలాపాలను విజయవంతంగా మార్చుకున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ గత త్రైమాసికంలో కంపెనీ రూ.6 కోట్ల నష్టాన్ని నమోదు చేసిందన్నారు. ఈ సం. క్యూ 4 ఎఫ్.వై25లో కార్యకలాపాల ద్వారా ఆదాయం నాలుగు రెట్లు పెరిగి రూ.16.66 కోట్లకు చేరుకుందన్నారు. క్యూ 4 ఎఫ్.వై 24లో రూ.3.01 కోట్లతో పోలిస్తే, ఇది సం.నికి 453 శాతం పెరుగుదలను సూచిస్తుందన్నారు. ఒడిశాలోని ఉక్కు, గనుల శాఖ నుండి ఒడిశాలో బ్లాక్ గ్రానైట్ మైనింగ్ కోసం కంపెనీ 30 ఏళ్లు లీజును పొందిందన్నారు. ఓరియంటల్ ట్రైమెక్స్ ఈ మైనింగ్ సైట్ నుండి రూ.10 కోట్ల నుండి రూ.15 కోట్ల వార్షిక రాబడిని అందజేస్తుందన్నారు.

# మే 30న ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం కలెక్టర్ ముందు ధర్నాలను జయ ప్రదం చేయండి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్

### ఉపాధి హామీ కూలీలతో కర పత్రం విడుదల



**నందిగామ, మే 27(ప్రజాజ్యోతి):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టరక్షణ కోసం మరియు కూలీల వేతనాలు బకాయిలు వెంటనే విడుదల చేయాలని పట్టణ పేదలకు ఉపాధి పని పెట్టాలని రోజుకులి 600 ఇవ్వాలని కనీస పని దినాలు 200 కల్పించాలని ఈనెల 30న జరిగే కలెక్టరేట్ ముట్టడిలో పేదలందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షాద్ నగర్ నియోజకవర్గం కన్వీనర్ శ్రీను నాయక్ అన్నారు ఈ సందర్భంగా ఆయన ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తున్న కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకుని ఈనెల ముట్టడికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు కార్మికులు ఐక్యంగా పోరడం చేయడం వలన గతంలో వామపక్ష ప్రభుత్వం ఒత్తిడి మేరకు యూపీ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి వంద రోజులు పని గ్యారంటీ తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తున్నది దాన్ని తిప్పికొట్టేందుకు ప్రజలందరూ సంసిద్ధం కావాలన్నారు అదేవిధంగా పెరిగిన నిత్యవసరాల ధరలకు అనుగుణంగా ఉపాధి కార్మికులకు కూలి డబ్బులు పెంచాలన్నారు అదేవిధంగా కొలతలు లేకుండా కూలీ డబ్బులు ఇవ్వాలని వారం వారం వేతనాలు చెల్లించాలని పేస్లిప్పులు పని ప్రదేశంలో తాగునీరు మెడికల్ కిట్టు కనీసం సౌకర్యాలు పనిముట్లు ప్రభుత్వం కల్పించాలని పని పదేశంలో ప్రమాదం జరిగితే ఎక్స్ గ్రేషియా కనీసం 10 లక్షలు చెల్లించాలని సమ్మర్ అలివెన్స్ కొత్తవారికి జాబ్ కార్డులు ఇవ్వాలని గడ్డపార తట్టా పార గొడ్డలి.పనిముట్లు ప్రభుత్వమే పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా సీనియర్ మెట్లను ఫీల్డ్ అసిస్టెంట్ గా గుర్తించాలని . ఫీల్డ్ అసిస్టెంట్ ను పర్మనెంట్ చేసి వారి జీతాలు పెంచి ఆరోగ్య భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వం నీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నర్సింలు స్వరూప నర్సమ్మ యాదమ్మ. కే రాములమ్మ స్వాతి సత్తెమ్మ రాములమ్మ జ్యోతి బాలమణి పుష్పమ్మ కే రామలింగం ఇందిరమ్మ జి యాదయ్య జంగయ్య లక్ష్మమ్మా భారతమ్మ లక్ష్మమ్మా యాదమ్మ పద్మమ్మ జంగమ్మ బి చంద్రయ్య బి జంగయ్య జి అంజయ్య యాదయ్య క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కీర్తిని ప్రపంచానికి చాటిన విశ్వనాథ్ కార్తికేయ పడకంటి.

**సికింద్రాబాద్ / కంటోన్మెంట్.మే.27 .(ప్రజా జ్యోతి ) :** సికింద్రాబాద్ బోయినపల్లి సీతారాంపురం సెయింట్ పీటర్స్ స్కూల్ కు చెందిన విశ్వనాథ్ కార్తికేయ పడకంటి ప్రపంచంలోనే ఎతైన ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడు . ఏప్రిల్ 7 న హైద్రాబాద్ నుంచి బయల్దేరిన విశ్వనాథ్ కార్తికేయ పడకంటి 8న నేపాల్ కాట్మండు కు చేరుకునాడు అక్కడ వివిధ రాష్ట్రాలకు చెందిన మరో ఆరుగురు తో కలిసి ప్రత్యేక శిక్షణ తీసుకున్నాడు . అనంతరం ఈ నెల 14 న ఎవరెస్టు అధిరోహణకు బయల్దేరి . మంగళవారం ఉదయం 7:30 గంటలకు విశ్వనాథ్ కార్తికేయ పడకంటి తోపాటు మరో ముగ్గురు ఎవరెస్టు శిఖరంపైకి చేరుకున్నారు, దీంతో 16 సంవత్సరాలు నిండిన అతి చిన్న వయసులో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి చరిత్ర సృష్టించిన కార్తికేయ శుక్రవారం తిరిగి కింద ఉండే బేస్ క్యాంపునకు తిరిగి చేరుకోనునాడు.అయితే గత సంవత్సరమే అధిరోహించాలని పట్టుదలతో వున్నా అతనికి 16 సంవత్సరాలు నిండాలి అనే ఆంక్షలు ఉండటంతో అపుడు వీలు కాలేదు, విశ్వనాథ్ కార్తికేయ పడకంటి తండ్రి పడకండి రాజేంద్రా ప్రసాద్ ఓ సాధారణ బట్టల వ్యాపారస్తుడు ,తల్లి పడకండి లక్ష్మి తండ్రి తోపాటు వ్యాపారం లో ఆసరాగా ఉంటుంది , అయితే 2021 లో ఎవరెస్టు ను అధిరోహించాలని సంకల్పం తో గత ఐదు సంవత్సరాలుగా



విశ్వనాధ్, భరత్ భారత సైన్యంలో సేవలందించిన అనుభవజ్ఞుడైన మంటెనియర్ రోమిల్ బార్త్వాల్ శిక్షణలో ఉన్నన డు యిదే పట్టుదల తో ఆసియా మౌంట్ ఎవరెస్ట్ ,సౌత్ అమెరికా ఏకంకాగా నార్త్ అమెరికా దెంగాలి , ఆఫ్రికా కిలిమంజారో యూరప్ మౌంట్ లాబర్స్ అంటార్కిటికా మౌంట్ విన్సన్ ఆస్ట్రేలియా మౌంట్ కొస్కిస్కో ఆరు ఎంతైనా శిఖరాల లను అధిరోహించాడు అయితే ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ని అధిరోహించడానికి ఈ సంవత్సరం మార్చ్ నెలలో 16 సంవత్సరాలు నిండిపోవడం తో అవకాశం వచ్చింది, ఈ క్రమం లో 16 సంవత్సరాలు నిండి న అతిచిన్న వయసుకే ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ని అధిరోహించి అత్యంత పిన్న వయస్కుడైన పర్వతారోహకునిగ రికార్డు సృష్టించాడు ప్రపంచంలోని ఏడు అత్యంత ఏత్తైన పర్వతాలను అధిరోహించి ఔరా అనిపించదు, ఈ నేపథ్యం లో మంగళవారం మధ్యాహ్నం బోయినపల్లి సెయింట్ పీటర్స్ హై స్కూల్ లో డైరెక్టర్ అల్ఫోన్స్ రెడ్డి అద్వర్యం లో ఏర్పాటు చేసిన సమావేశం లో కార్తికేయ తల్లిదండ్రులను అభినందించారు.

## ది పవర్ ఆఫ్ త్రీ' క్యాంపెయిన్ ప్రారంభించిన కేర్ హాస్పిటల్స్

**హైదరాబాద్, మే 27 (ప్రజా జ్యోతి) :** దేశంలో ప్రముఖ ఆరోగ్య సంస్థ అయిన కేర్ హాస్పిటల్స్, 'ది పవర్ ఆఫ్ త్రీ' పేరుతో దేశ వ్యాప్తంగా నూతన ప్రచారాన్ని మంగళవారం కేర్ హాస్పిటల్స్‌లో క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ ఎండీ వరుణ్ ఖన్నా, గ్రూప్ సీఎఫ్ఓ విశాల్ మహేశ్వరి, గ్రూప్ చీఫ్ సీఎస్ఎంఓ శలభ్ డాంగ్, గ్రూప్ సీఎంఓ డా.నిఖిల్ మాథుర్, జోనల్ హెచ్ సిఓఓ బిజు నాయర్, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి డా.కిరణ్ కుమార్ లు హాజరై ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఈ ప్రచారం ద్వారా వేగవంతమైన స్పందన, నిపుణులచే చికిత్స, సానుభూతితో కూడిన సేవలపై దృష్టిపెట్టి అత్యవసర వైద్య సేవల్లో దేశ




వ్యాప్తంగా కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేయడం ఈ ప్రచార లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేర్ హాస్పిటల్స్ హైదరాబాద్ లోని అన్ని ఆసుపత్రులలో 5జీ అంబులెన్సులు ప్రారంభించినట్లు తెలిపారు.

# పిల్లల కోసం లిల్ డాజిల్ ప్రారంభించిన గ్లో బై కీర్తిలాల్స్

హైదరాబాద్, మే 27 (ప్రజా జ్యోతి) : ప్రముఖ ఆభరణాల సంస్థ గ్లో బై కీర్తిలాల్స్ పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'లిల్ డాజిల్' అనే సరికొత్త చెవిపోగుల సేకరణను ఆవిష్కరించింది. ఈ ప్రత్యేక కలెక్షన్ గ్లో షోరూముల్లో అందుబాటులో ఉంటుందని కీర్తిలాల్ డైరెక్టర్ సూరజ్ శాంత కుమార్ చెప్పారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని చిరంజీవి ఐ, బ్లడ్ బ్యాంక్ ఎదురుగా ఉన్న గ్లో బై కీర్తిలాల్స్ షోరూమ్ లో లేదా %ఓఓఓ.ర్రీశీషవవఅవ్రీం.ఎఏ% వెబ్ సైట్లో ఈ ప్రత్యేకమైన సేకరణ ఇప్పుడు అందుబాటులో ఉందన్నారు. ఇది ప్రీమియం ఆభరణాల శ్రేణికి ఆనందదాయకమైన కొత్త ప్రారంభాన్ని సూచిస్తుందని అన్నారు. పిల్లల కోసం అత్యంత శ్రద్ధతో, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రూపొందించబడిన లిల్ డాజిల్ కలెక్షన్, తేలికపాటి, సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన ఆభరణాలతో రూపొందించ బడిందన్నారు. ఈ శ్రేణిలో బంగారం, వజ్రాలతో తయారు చేయబడిన అందమైన డిజైన్లు, పుట్టిన రోజులు, బహుమతులివ్వడం లేదా స్కూల్ మొదటి రోజు లాంటి మధురమైన క్షణాలను పురస్కరించుకోవడానికి చాలా అనుకూలంగా ఉంటాయన్నారు. లీల్ 'డాజిల్ కలెక్షన్ ధరలు కేవలం రూ.20 వేల నుండి ప్రారంభమవుతాయని అన్నారు. ఈ సొగసైన ఆభరణాలన్నీ గ్లో బై కీర్తిలాల్స్ యొక్క అత్యాధునిక అంతర్గత తయారీ సౌకర్యంలో రూపొందించ బడ్డాయన్నారు. ఇవి




నాణ్యత, హస్తకళకు అత్యున్నత ప్రమాణాలను కలిగివుంటాయన్నారు. లిల్ డాజిల్ ద్వారా గ్లో బై కీర్తిలాల్స్ అందాన్ని పిల్లల స్నేహపూర్వక ఆవిష్కరణను మిళితం చేస్తోందని చెప్పారు.

# తండ్రి మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోండి

అబ్దుల్లాపూర్ మెట్టు మే 27 (ప్రజా జ్యోతి) : తన తండ్రి మరణానికి కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో ఓ యువతి మంగళవారం ఫిర్యాదు చేశారు. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గిరీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురం హిల్స్ కాలనీలో సభావత్ కిషన్ (40) అనే



వ్యక్తి కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం ఏడున్నర గంటల సమయంలో ఫిర్యాదుదారుకు పిన్ని వరుస అయిన శిరీష కిషన్ తో గొడవ పడింది, ఇద్దరి మధ్యన జరిగిన గొడవలో తన తండ్రి చనిపోయాడని, తన తండ్రి మరణానికి కారణమైన శిరీష వారి కుటుంబ సభ్యులకు తగు చర్యలు తీసుకోవాలంటూ మృతుడి కూతురు బిందు వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోస్టుమార్టం మొత్తం కిషన్ మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని, కేసు నమోదు చేసుకొని ఇన్స్పెక్టర్ సిహెచ్. శ్రీనివాస్ పర్యవేక్షణలో దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై గిరీష్ కుమార్ తెలిపారు.

# దేశ సేవకు సిద్ధంగా... ఎన్ సి సి సేవలు

పటాన్ చెరు/ప్రజాజ్యోతి : "జీవితం ఎన్నో సవాళ్లు ఉంచుతుంది... వాటిని అధిగమించాలంటే స్థితిస్థాపకత, సమష్టి కృషి అవసరం" అని ఎన్సీసీ క్యాడెట్లకు కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రమేష్ సరియాల్ సూచించారు. సంగారెడ్డి జిల్లా రుద్రారం గీతం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ప్రారంభమైన సంయుక్త శిక్షణా శిబిరంలో ఆయన ప్రసంగించారు. తెలంగాణ 33వ బెటాలియన్‌కు చెందిన ఎన్సీసీ క్యాడెట్ల కోసం నిర్వహిస్తున్న సంయుక్త వార్షిక శిక్షణా శిబిరం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. గీతం డీమ్డ్ యూనివర్సిటీ, హైదరాబాద్ (రుద్రారం) ప్రాంగణంలో జరిగిన ఈ ప్రారంభోత్సవంలో కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రమేష్ సరియాల్ ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ఇలాంటి శిబిరాలు కేవలం శారీరక శిక్షణకే కాదు, జీవిత విలువలు నేర్పే వేదికలు" అని పేర్కొన్నారు. క్యాడెట్లు క్రమశిక్షణ, అంకితభావంతో మెలగాలని, దేశ భవిష్యత్తు నాయకులుగా ఎదగాలనే లక్ష్యంతో శిక్షణను తీసుకోవాలని సూచించారు. దేశభక్తి, నిస్వార్థ సేవకు ప్రాధాన్యతను వివరించిన కల్నల్ సరియాల్... "నాయకత్వం అనేది సేవ దృక్పథంతో ప్రారంభమవుతుంది" అన్నారు. ప్రతి క్యాడెట్ శారీరక



దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని కూడా పెంపొందించుకోవాలన్నారు. శిబిరంలో డ్రిల్లులు, యోగా, ఫిజికల్ ట్రైనింగ్, ఆతిథ్య ఉపన్యాసాలు, సైద్ధాంతిక మాడ్యూళ్లతో కూడిన సమగ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా 600 మంది క్యాడెట్లు ఈ శిబిరంలో పాల్గొంటున్నారని, వారు పరస్పర సంభాషణల ద్వారా కొత్త స్నేహాలు ఏర్పరచుకోవాలని, చివరగా గ్రూప్ ఫోటో ద్వారా ఈ అపూర్వ కార్యక్రమాన్ని ముగించారు

# ట్రాక్టర్ యజమానులను కాపాడండి సిపిఐ రామకృష్ణ

శేరిలింగంపల్లి, మే 27 (ప్రజాజ్యోతి): జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కి. వినతిపత్రం అందజేసిన సిపిఐ రామకృష్ణ. రామ్ కి సమస్త ఆగడాలకు అడ్డుకట్ట లేకుండా పోయింది అని రామకృష్ణ అన్నారు.ఒక ట్రాక్టర్ డిస్మెంటల్ 350 రూపాయలు ఉన్న ధరను. 850 రూపాయలకు పెంచినటువంటి. రామ్కీ సమస్త. కష్టమర్లు అంత రేటు ఇవ్వక. పెరిగిపోయిన డీజిల్ రేట్లు,ట్రాఫిక్ చాలన్లు. పెరిగిన లేబర్ చార్జీలతో. సతమత మవుతుంటే రేట్లు పెంచి. ట్రాక్టర్ల అమ్ముకునే పరిస్థితిని వచ్చిందని ఆయన అన్నారు.350 రూపాయలు ఉన్న రేటును 450 రూపాయల వరకు చేసి డంపింగ్స్ స్టార్ట్ చేయ వలసిందిగా కొనసాగించవలసిందిగా జోనల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. లేనిపక్షంలో డంపింగ్ కు స్థలం చూపిస్తే.డంపింగ్ చేసుకొని మళ్ల మేము ఎత్తిపిచ్చి క్లియర్ చేస్తామని సిపిఐ రామకృష్ణ అన్నారు.ఏనిపక్షంలో తమరి ఆఫీసు ముందు ప్రజా ఆందోళన చేస్తామని. జిహెచ్ఎంసి కమిషనర్ కి సిపిఐ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో టి. శ్రీకాంత్,ఎల్లప్ప, సిపిఐ నాయకులు కార్యకర్తలు ట్రాక్టర్ల యజమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించండి.

ప్రజా జ్యోతి : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల వనరుల కేంద్రం నుండి. టి.ఎస్. యు. టి.ఎఫ్.ప్రచార జాత ప్రారంభం చేసిన నారాయణఖేడ్, మానూర్, నగల్గిద్ద మండల విద్యాధికారులు విశ్వనాథ్, రాజశేఖర్, మన్మధ కిషోర్, గార్లు మాట్లాడుతూ టిఎస్ యుటిఎఫ్ సంఘము ఉపాధ్యాయ హక్కుల కోసం మాత్రమే పని చేయకుండా సామాజిక స్పృహ తో నమోదు జాతలను నిర్వహించడం అభినందనీయం అన్నారు, సంఘాలకు అతీతంగా ప్రభుత్వ విద్య బలోపేతానికి ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్య శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కంబపురం అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటుపుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, రాగి జావ అందించ బడుతుందని,విద్యార్థులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని , విశాలమైన తరగతి గదులు, కంప్యూటర్ విద్య ఉన్నాయని పిల్లల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. అయినా




సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని మన ఊరు – మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతుల కల్పనకు కృషి జరుగుతోంది. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది అని అన్నారు. జిల్లా కార్యదర్శులు మదుపతి నరేష్, ఏషప్ప,నర్సయ్య, హరిసింగ్ మండల ప్రధాన బాధ్యులు యేసుదాస్ శ్రీరామ్ నాయక్, రాములు, రవీందర్, దేవిసింగ్,విఠల్, నర్సింలు, నాయకులు దత్తూరామ్, కాశీరాం,నెహ్రూ,రాజ్ కుమార్ , అయాజ్ అలి, సంగయ్యా, గంగమోహన్, రాజుదాస్, శివనాయక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



## గౌతమబుద్ధుని విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి.

**కల్హేర్. 27.మే ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం అబ్బెంద గ్రామంలో గౌతమబుద్ధుని విగ్రహం ధ్వంసంలో. మొండెము చెయ్యి విరగొట్టిన నిందితులను వెంటనే అరెస్టు చెయ్యాలని గ్రామస్తులు అంబేద్కర్ సంఘం తరపున నారాయణఖేడ్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షకు కెవిపిఎస్ మద్దతు ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కోటారి నర్సింలు మాట్లాడుతూ అబ్బెంద గ్రామంలో కొంతమంది దుండగులు గౌతమ బుద్ధుని తల చెయ్యి తొలగించి 45 రోజులవుతున్న నిందితులను అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు ఇంత ఘటనాలు జరుగుతున్న సిసి కెమెరాలు ఎందుకు పెట్టడం లేదని అన్నారు నిందితులను అరెస్టు చేయాలని ఈరోజు నారాయణఖేడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామ యువజన సంఘం గ్రామస్తులతో కలిసి దీక్ష కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్ర మానికి కెవిపిఎస్ మద్దతు ఇవ్వడం జరిగింది ఇప్పటికైనా పోలీస్ బలగాలు నిందితుల కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేసి నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు లేని యెడల అంబేద్కర్ యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సిర్గాపూర్. నిజాంపేట్. కంగ్టి. కల్హేర్. మండల కేంద్రాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా మరియు దుస్సం ఘటనకు పాల్పడిన వారికి వెంటనే రిమాండ్ చేసి శిక్షించాలని యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు

## గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయాలి



**చేవెళ్ల మే 27(ప్రజా జ్యోతి):** గోవును జాతీయ జంతువుగా గుర్తించాలని గో రక్ష దళ్ తెలంగాణ రాష్ట్ర సభ్యులు గొంగుపల్లి రాఘవ జి గోమాత అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... హైందవ పూజనీయ సకల దేవతల స్వరూపంగా కొలిచే గోవుల వంశాన్ని,గోమాతను సంరక్షించేలా చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. గోవును పవిత్రంగా భావించి పూజలు చేయడం భారతీయుల సనాతన ఆచారమని గుర్తు చేశారు.రాజకీయ నాయకులు తమ స్వలాభాల కోసం కోట్లాదిమంది హిందువుల మనోభావాల కన్నా గోభక్షకులకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన మండిపడ్డారు. బక్రీద్ సందర్భంలో అక్రమంగా గోవులను తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గోవధ నిషేధించాలని ఆర్టికల్ 48ని ఖచ్చితంగా అమలు చేయాలని, గో ఆదారిత వ్యవసాయాన్ని ప్రభుత్వం ప్రోత్సహించాలని గో రక్షదళ్ కార్యకర్తలకు ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఒక లారీలో 06 కంటే ఎక్కువ పశువులను రవాణా చేయకూడదు. 06 కూడా రవాణా చేస్తున్న సమయములో పశు వైద్యుడి ధ్రువ పత్రాలను కలిగి వుండాలి. వాహనాలలో పశు వులతో పాటు, వాటి బాగోగులు చూసుకునే వ్యక్తి వుండాలి. ప్రథమ చికిత్స పెట్టె వుండాలి.మేత, నీరు వుండాలి.మూసి వేయబడి ఉన్న వాహనాలలో పశువులను తరలించకూడదు. మూగ జీవలను రవాణా సమయంలో ఏదైనా ఆవు లేదా ఎద్దు చనిపోతే ఈ సెక్షన్స్ కింద కేసు నమోదు చేయించాలి. పోలీసు వారిని కోరారు.

# ప్రజల సమస్యలు పరిష్కారానికే బస్తీ పర్యటన- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మైలార్దేవుపల్లి డివిజన్ లో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, మే 27 (ప్రజా జ్యోతి):** ప్రజల సమస్యలు పరిష్కారానికే బస్తీ పర్యటన చేయడం జరిగిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్ప,గగన్ పహాడ్ లో మంగళవారం రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ తో కలిసి పర్యటించి కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఎమ్మెల్యే పర్యటనలో కాలనీవాసులు కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య ఉందని, దీంతో పాటు తాగునీటి పైప్లైన్ సమస్యతో నీళ్లు కూడా సరిగా రావడం లేదని, చెత్తాచెదారం కూడా ఎక్కడపడితే అక్కడ పేరుకుపోయిందని, దీనివల్ల ఈగలు, దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ కాలనీలో జిహెచ్ఎంసి అధికారులు ఎప్పటికప్పుడు పర్యటిస్తూ ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా రాజీవ్ గృహకల్ప ఏరియాలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సమస్య తీవ్రంగా ఉందని దానిని పరిష్కరించేందుకు కావలసిన చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైందని ఎక్కడ డ్రైనేజీ సమస్య లేకుండా ఎప్పటికప్పుడు నీరు వెళ్లిపోయే విధంగా కృషి చేయాలన్నారు. కాలనీలో చెత్త కూడా ఎప్పటికప్పుడు తీసివేయాలన్నారు దానివల్ల దోమలు ఈగలు చేరి అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. త్రాగునీటి పైపులైన్లను ఉన్న ప్రాంతంలో నీటి సమస్య రాకుండా చూడాలని అలాగే ఎక్కడైతే త్రాగునీటి సమస్య ఉందో అక్కడ నూతన పైప్ లైన్ వేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ త్రాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాలనీవాసులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మిగతా సమస్యలను కూడా అధికారులతో చర్చించి పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి అధికారులు ఈఈ నరేందర్, వాటర్ వర్క్ జిఎం లక్ష్మి, రేణుక, నాయకులు ధనుంజయ్, ప్రేమ్ గౌడ్, అర్జున్, సరికొండ వెంకటేష్, జీవన్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రాజు, లావణ్య, రాధారెడ్డి, శరణమ్మ, పుష్ప, అనిత, మానస, ఓం ప్రకాష్, లక్ష్మారెడ్డి, యాదగిరి, తిరుపతిరెడ్డి, శేఖర్, శ్రీనివాస్, జగదీష్, అనిల్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ శిక్షణ తరగతుల కార్యక్రమంలో పాల్గొన్న భేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, మే 27 (ప్రజాజ్యోతి):** గడ్డం పొలిటికల్ అకాడమీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ మేకల రాములు అన్న యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు జేపీసీ చైర్మన్ బేరి రామచంద్ర యాదవ్ బృందం.హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న బర్కత్పురా నారాయణగూడ ఫ్లైఓవర్ పక్కన ఉన్న బిసి కార్యాలయంలో గడ్డం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గడ్డం పొలిటికల్ అకాడమీ ప్రారంభించడం జరిగింది.ఎమ్మెల్యేగా ఎంపీగా మరియు లోకల్ బాడీ సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి నుండి జి హెచ్ ఎం సి మేయర్ వరకు జరిగే ఎన్నికల్లో పోటీ చేయాలని కుతూహలము ఉన్న యువత మహిళలు,ఎవరైనా సరే బీసీకి చెందినవారు ఈ పొలిటికల్ అకాడమీ ట్రైనింగ్ లో పాల్గొనవచ్చని చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... అగ్రవర్ణాల వాళ్లే అధికారంలో ఉంటూ సామాజిక న్యాయం బీసీలకు దక్కకుండా చేస్తున్నారని మన బీసీ సామాజిక వర్గాలై నా 135 బిసి కులాలు తమ తమ నియోజకవర్గాల్లో పోటీ చేయటానికి ఉత్సాహం ఉన్న యువత గాని,నాయకులు గాని ఈ యొక్క రాజకీయ శిక్షణ తరగతులకు హాజరుకావాలని తెలంగాణ బిసి ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ముఖ్యంగా 33 జిల్లాలలో నుండి 119 ఎమ్మెల్యే నియోజకవర్గాల వరకు రాజకీయ శిక్షణ అకాడమీలో పాల్గొని రాజకీయ అనుభవాన్ని సాధించుకొని ప్రత్యక్షంగా రాజకీయాల్లో పాల్గొని ఎన్నికల్లో పోటీ చేసి అధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేద్దామని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు తన సందేశంలో బీసీ లందరూ ఈ గడ్డం పొలిటికల్ అకాడమీలో రాజకీయ కుతూహలత కలిగిన యువతి యువకులు మరియు బీసీ లందరూ పాల్గొని శిక్షణ పొంది తమ తమ నియోజకవర్గాల్లో సర్పంచ్ నుండి హైదరాబాద్ మేయర్ వరకు చట్టసభల్లోను పోటీ చేసి గెలిచి నిలిచి అధికారం సాధించాలని కోరడం జరిగింది. మన బీసీల్లో ఐకమత్యం లేక 75 సంవత్సరాలు దూరంగా ఉండడం జరిగింది ఇప్పుడు ఐకమత్యంతో అధికారం సాధిద్దామని బీసీలందరూ సహకరించి అన్ని సంఘాలు ఏకమై అధికారం సాధించాలని ఆయన అన్నారు. ముఖ్య నాయకుడు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు జేపీసీ చైర్మన్ బేరి రామచంద్ర యాదవ్ తన సందేశంలో బీసీ లందరూ ఏకం కావాలని ఐకమత్యంతో అధికారమే అంతిమ లక్ష్యంగా సీఎం పీఠాన్ని కైవసం చేసుకుందామని ఓబిసి ప్రజలకు, బహుజన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లందరికీ పిలుపునివ్వడం జరిగింది. ఐకమత్యమే మన బీసీల యొక్క బలం ఐకమత్యంతోనే మనం అధికారం సాధించగలుగుతాం అధికారమే అంతిమ లక్ష్యం అధికారం సాధిస్తే అన్ని సమస్యలకు అదే పరిష్కారం అన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ తో పాటు యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ గొల్ల ప్రసాద్ యాదవ్ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ శేరిలింగంపల్లి బీసీ బీసీ అధ్యక్షులు సత్యనారాయణ యాదవ్ వినోద్ యాదవ్ కుమార్ యాదవ్ మహేష్ గౌడ్ శివకుమార్ ప్రసాద్, బాల్రెడ్డి అభిమానులు శ్రీనివాస్ యాదవ్ గరికె శ్రీనివాస్ యాదవ్ డాక్టర్ కుమార్ యాదవ్ అభిమానులుతదితరులు పాల్గొన్నారు.



## బాలానగర్ లో ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ అధికారుల దాడులు

**బాలానగర్, మే 27 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. దీనిలో భాగంగా అక్రమంగా నిషేధిత మత్తు పదార్థాలను అమ్ముతున్న కరణ్ పరమార్(32) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు అసిస్టెంట్ కమిషనర్ కిషన్ వెల్లడించారు. పక్క సమాచారంతో ఎక్సైజ్ సూపర్డెంట్ జీవన్ కిరణ్ ఆధ్వర్యంలో ఈ దాడులు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. నిందితుడి వద్ద నుండి 19.36 గ్రాముల కొకైన్ తో పాటు 6.77 గ్రాముల కుష్ గంజాయి, 55 వేల రూపాయల నగదు ఐఫోన్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు కరణ్ పరమార్ గోవాకు చెందిన సంతోష్ జావిద్ నుండి కొరియర్ ద్వారా ఈ మత్తు పదార్థాలను తెప్పించుకొని నగరంలో విక్రయిస్తున్నట్లు గుర్తించామని అన్నారు. ఇలాంటి వాటి పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి సమాచారం తెలిసిన తమకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ అమ్మిన వాడిన చట్టరీత్యా నేరమని వారు తెలిపారు. సీజ్ చేసిన వీటి విలువ మొత్తం 4 లక్షల 30 వేల రూపాయలు ఉంటుందని అంచనా వేశారు.

## గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**చేవెళ్ల మే 27(ప్రజా జ్యోతి):** ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామేన గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు గ్రామ మాజీ సర్పంచ్ ధవల్గారి గోపాల్ రెడ్డి సీఐ కి 1,50,000 నగదును అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలు నియంత్రణ చేయవచ్చన్నారు. ప్రమాదాలను అరికట్ట వచ్చన్నారు. ఒక్కో సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డిని సిఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# రీజినల్ రింగ్ రోడ్డుకు ,నిమ్జ్ కు భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి , మే 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** రీజనల్ రింగ్ రోడ్డు,నిమ్జ్ పూర్తయితే జిల్లాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. మంగళవారం కలెక్టరేట్ లో మిని సమావేశ మందిరంలో రెవిన్యూ,నిమ్జ్ ప్రత్యేక అధికారు ల తో భూసేకరణ పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్, రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటు కోసం అవసరమైన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. నిమ్జ్ కు12500 ఎకరాలకి 7500 ఎకరాలు భూ సేకరణ చేసి సేకరించిన భూమికి రక్షణ కంచెను ఏర్పాటు చేయాలన్నారు. రీజినల్ రింగ్ రోడ్ పూర్తయితే రవాణా సులభతరం అవుతూ విద్య ,వాణిజ్య, వ్యాపార అభివృద్ధి జరుగుతుందన్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్ ఏర్పాటుతో మారుమూల ప్రాంతాలైన జహీరాబాద్ నియోజకవర్గాల రూపురేఖలు మారిపోతాయి అన్నారు. నిమ్జ్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నిమ్జ్ ఏర్పాటుకు భూములు ఇచ్చిన వారికి నష్టపరిహారం అందించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై ఆయా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి భూ సేకరణ



ప్రక్రియ వేగవంతం అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటివరకు ఆయా మండలాలలో గ్రామాల వారీగా చేసిన భూసేకరణ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎంత సేకరణ చేయాల్సి ఉంది అన్న వివరాలను కలెక్టర్ ఆయా మండలాల రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామాలలో ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పనులు వేగవంతంగా చేసి నిమ్జ్ ప్రాజెక్టు సకాలంలో ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) మాధురి, నిమ్జ్ ప్రత్యేక అధికారి రాజు, జహీరాబాద్ ఆర్డీఓలు, తహసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భారతదేశానికి చాచా నెహ్రూ చేసిన సేవలు ఎన్నటికి మరువలేనివి

**కూకట్ పల్లి, మే 27 (ప్రజా జ్యోతి) :** భారత మొదటి ప్రధాని స్వర్గీయ పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా, తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో గాజులరామరం కేర్ %ం% లవ్ అనాథాశ్రమంలో పిల్లలతో కలిసి ఆయన చిత్రపటానికి నివాళు లర్పించి, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లిన నాయకుడని, బ్రిటిష్ వారు దేశాన్ని పూర్తిగా దోచుకున్న తర్వాత భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మొదటిసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నెహ్రూ భారత దేశంలో ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించారని అన్నారు. పంచవర్ష ప్రణాళిక ద్వారా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశారని ఆయన అన్నారు. నెహ్రూ భూపునఃపంపిణీ విధానాన్ని అనుసరించడంతో పాటు నీటిపారుదలకు కాలువలు త్రవ్వించడం, ఆనకట్టలు కట్టించడం, వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదలకు ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపట్టారాణి ఆయన



తెలిపారు. ఎయిమ్స్, ఐఐటీ లు, సి.ఎస్.ఐ.ఆర్ ల్యాబ్లు, అంతరిక్షం, అణు కార్యక్రమాలు వంటి సంస్థలు నెహ్రూ దృష్టి మూలంగా వచ్చాయని, నెహ్రూ విధానాలను ఆశయాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందిపుచ్చుకొని ముందుకు వెళ్లాలని ప్రజలకు తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాయింట్ సెక్రటరీ కుందన్ యాదవ్, రాష్ట్ర నాయకుడు పృథ్వీ రాజ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు జీవన్ రాథోడ్, ఉదయ్, నవీన్ గౌడ్, దేవేందర్, సాద్విక్ తదితరులు పాల్గొన్నారు.

# తీర్థయాత్రలకు వెళ్లే వారి కోసం ప్రత్యేక రైళ్లు

**సంగారెడ్డి , మే 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూన్ 14 వ తేదీ నుండి జూలై 13వ తేదీ వరకు రెండు ప్యాకేజీలుగా ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు %×=ఐు% టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ %ణా+ూ% కిషోర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు. ప్యాకేజీ 1: (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర-%ాజ్గడీ+44): %ఈ యాత్రలో (కాశీ)వారణాసి / అయోధ్య / నైమిశారణ్య / ప్రయాగరాజ్ / శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర జూన్ 14 వ తేదీన ప్రారంభమై 22 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొక్కరికి సాధారణ టికెట్టు ధర 16200, 3 ఏసీ ధర 26500, 2 ఏసీ ధర 35000 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ,భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి ,విజయనగరం,పలాస,బరంపూర్,భువనేశ్వర్.మీదుగా.వెళ్తుంది. ప్యాకేజీ 2: (ఐదు జ్యోతిర్లింగ యాత్ర -ఉజ్జయిని (మహాకాళేశ్వర్0-ఓంకారేశ్వర్)-త్రయంబకేశ్వర్ - భీమశంకం-ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ /



త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముధ?డ్ మరియు పూర్ణ మీదుగా వెళ్తుంది. సౌకర్యాలు: రైలు, బస్సు, హెూటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కార్ట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు.

# సేంద్రియ పద్ధతులో సాగు చేస్తే అధిక లాభాలు

**చేవెళ్ల మే 27(ప్రజా జ్యోతి):** సేంద్రియ పద్ధతుల్లో పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధించ వచ్చుని ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని గుండాల గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ చిరంజీవి డాక్టర్ వినయ్ పీజీ విద్యార్థుల కిశోర్ తేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సేంద్రియ పద్ధతులతో తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడిని పొందవచ్చని రైతులకు సూచించారు. పంటల్లో యూరియా వినియోగం తగ్గించాలని ఈ పురుగులను ఆకర్షిస్తుందని వివరించారు. పురుగు మందులను పరిమిత పరిమాణంలో ఉపయోగించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించి మట్టికి ఆరోగ్యం చేకూరుస్తుందని తెలియజేశారు. అధిక దిగుబడి కొరకు పంట మార్పిడి అనుసరించాలని అన్ని సీజన్లలో ఒకే పంట వేయడం మానుకోవాలి అన్నారు. పచ్చి ఎరువు పంటల సాగు ప్రోత్సహించాలని తెలిపారు. రైతులు పచ్చి ఎరువు పంటల విత్తనాల లభ్యత ట్రాన్స్ ప్లాంటింగ్ ఇంద్రాలకు సంబంధించిన సబ్సిడీలపై రైతులు అడిగిన ప్రశ్నలకు శాస్త్రవేత్తలు సమాధానాలు



ఇచ్చారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన కొత్త రకాల హైబ్రిడ్ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు విత్తనాలు ఎరువులు పురుగుల మందులు కొనుగోలు చేసే బిల్లులను భద్రపరుచుకోవాలని పంట నష్టాలు వాటిల్లినప్పుడు భీమా కోసం ఉపయోగపడుతుందన్నారు. నీటి వృధా తగ్గించేందుకు డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ విధానాలను పాటించాలని పర్యావరణ రక్షణకు వృక్షాలను పెంచాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి స్వాతి ప్రియ పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం

**యాచారం, మే 27 (ప్రజాజ్యోతి):** పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో మండల ప్రత్యేక అధికారి మాధవరావు, ఎంపీడీవో శైలజ ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇప్పటికే గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగులు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా అందజేసినట్లు పేర్కొన్నారు. ఇంకనూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అర్హులను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం నిబంధనలు పాటించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో నిరుపేదలకు, వికలాంగులకు, ఒంటరి స్త్రీలకు వితంతువులకు ఇతర అర్హత కలిగిన వారందరికీ జాబితాలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇళ్ల ఎంపికలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా చూడాలన్నారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకు ఉపాధిని కల్పిస్తూ వారి జీవనోపాధిని మెరుగుపరుస్తుందని ఈ క్రమంలో



ఉపాధి హామీ పథకంలో కూలీలందరికీ పని కల్పించాలని గ్రామాల్లో అధిక సంఖ్యలో కూలీలు పాల్గొనేలా సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలందరికీ నిర్దేశిత పని దినాల్లో పనిని కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు. సమావేశంలో ఎంపీఓ శ్రీలత, ఏపీవో లింగయ్య, ఉపాధి హామీ ఇంజనీరు శివశంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, టిఏలు, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకే మండల కమిటీలు

- క్యాంప్ కార్యాలయంలో నెహ్రు వర్ధంతి వేడుకలు
- పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు

**మెదక్ (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకే మండలాల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఫిషరీస్ చైర్మన్, కమిటీ అబ్జర్వర్ మెట్టు సాయికుమార్, జాతీయ కార్యదర్శి ఊట్ల వరప్రసాద్ ల సమక్షంలో వివిధ మండలాలకు సంబంధించిన కమిటీ నాయకుల పేర్ల జాబితాను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, వివిధ మండలాల నాయకులు బొజ్జ పవన్, సుప్రభాత్ రావ్, బ్లాక్ కాంగ్రెస్ మెదక్ అధ్యక్షులు హాఫీజ్ మోల్సాబ్, రమేశ్ రెడ్డి, తాజా మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మేడి మధుసూదన్ రావు, తాజా మాజీ కౌన్సిలర్ లు దుర్గప్రసాద్, లింగం, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు గోవింద్, శంకర్, హావేలి ఘణపురం మండల అధ్యక్షులు లక్కరు శ్రీనివాస్, అశోక్ రెడ్డి, ఉమర్, మైసన్, మన్సూర్, బానీ, రాగి అశోక్, శివ రామక్రిష్ణ, అమరసేనా రెడ్డి, హరిత, స్వరూప, ఆరీఫ్, నాగరాజు లతో పాటు పాల్గొన్నారు.





## ప్రధమ చికిత్సపై అవగాహన కలిగి ఉండాలి

**చేవెళ్ల మే 27(ప్రజా జ్యోతి):** జనసేవా దళ్ కార్యకర్తలు ప్రధమ చికిత్స పై అవగాహన కలిగి ఉండాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ రాష్ట్రస్థాయి జన సేవాదళ్ శిక్షణ కార్యక్రమంలో రెండవ రోజు మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేశారు. జన సేవాదళ్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న యువతీ యువకులు ప్రధమ చికిత్స పైన అందరికీ అవగాహన ఉండాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని రామస్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆలూరు పీహెచ్సీ నుండి డాక్టర్ వేద పాల్గొని శిక్షణ శిబిరంలో పాల్గొన్న యువతీ యువకులకు ప్రధమ చికిత్సపై అవగాహన కల్పిస్తూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి మంచి పోషకలు ఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి, మొయినాబాద్ మండల కార్యదర్శి శ్రీనివాస్, షాబాద్ మండల కార్యదర్శి నక్క జంగయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షునికి స్వాగతం పలికిన శ్రీనివాస్ గౌడ్



**చేవెళ్ల మే 27(ప్రజా జ్యోతి):** ఢిల్లీ పర్యటన ముగించుకుని తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు మంగళవారం శంషాబాద్ విమానాశ్రయంలో చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ను పుష్పగుచ్ఛం అందించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ మాణిక్యం, నర్సింలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**యాచారం, మే 27 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ కూలీలందరికీ వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 30న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం కొత్తపల్లి, తాడిపర్తి, తక్కళ్ళపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలతో ధర్నా కరపత్రాలను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు విడుదల చేశారు. అనంతరం అంజయ్య మాట్లాడారు. ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసమే కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీలందరికీ రోజు రూ. 600 లు చెల్లింపు తో పాటు ఏడాదిలో 200 పని దినాలు కల్పించాలని అన్నారు. చాలా గ్రామాలలో ఇంకా తక్కువ కూలి ఇస్తున్నారని కూలీలకు కూలి డబ్బులు కూడా ఎప్పుడొస్తాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు.



# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

**చేవెళ్ల మే 27(ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరు భక్తి భావంతో ముందుకెళ్తూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని బిఆర్ఎస్ నాయకుడు కందికొండ విగ్నేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మోమిన్ పెట్ మండలం ఎంకతల గ్రామంలో ప్రసిద్దిగాంచిన శనీశ్వరుని ఆలయంలో శని దేవుని పుట్టినరోజు సందర్భంగా ఒక లక్ష 20 వేలతో కేజీ వెండితో తయారు చేయించిన శతచిద్రం చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు కందికొండ విగ్నేష్ గౌడ్ దంపతులు ఆలయ అర్చకులు కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలన్నారు. ఎంకతల శనీశ్వరుని ఆలయంలో శని అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## వనస్థలిపురం డివిజన్ అభివృద్ధికి కృషి చేయండి

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 27 (ప్రజా జ్యోతి) :** వనస్థలిపురం డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చేసి డివిజన్ ను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి హైదరాబాద్ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి కి విజ్ఞప్తి చేశారు.మంగళవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్, సర్కిల్ అధికారులు హయత్ నగర్ ఎల్బీనగర్ సరూర్నగర్ సర్కిల్ కార్పొరేటర్లతో జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్ల విద్యుత్ దీపాలు డ్రైనేజ్ పార్కు మంచినీటి సమస్యలను మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్, కేశవ్ పాటిల్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి హయత్ నగర్ సర్కిల్ 3 డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, పలు డివిజన్ల కార్పొరేటర్లు అధికారులు పాల్గొన్నారు.



# ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలి

**సంగారెడ్డి , మే 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికోట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం



చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు. వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతం లా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు 3వ విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని మండలలలో నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు.

# రూ.15 లక్షలకే నీ ఎకరం భూమిస్తవా..!

**సంగారెడ్డి, మే 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** 'ఎవడబ్బ జాగీరని పేదల భూముల్ని తక్కువ పరిహారమిచ్చే అప్పనంగా లాక్కుంటున్నారని, సీఎం రేవంత్‌రెడ్డికి ఉన్న భూముల్నిగానీ...మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ భూముల్నిగాని కేవలం రూ.15 లక్షలకే ఎకరం చొప్పున అమ్మగలరా' సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిక చేయదలిచాం. జహీరాబాద్ నిమ్జ్ రైతులకు 2013 చట్టం ప్రకారం మార్కెట్ ధరపై మూడిరతలు అదనంగా నష్టపరిహారం ఇవ్వడంతో పాటు ప్రతి ఎకరాలకు 120 గజాల ప్లాట్‌ను ఇవ్వాలని, లేని పక్షంలో పారిశ్రామిక వేత్తలనే కాదు స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చినా నిమ్జ్ భూముల్లో అడుగుపెట్టనియ్యం' అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ హెచ్చరించారు. జహీరాబాద్ పరిధిలో నిమ్జ్ ప్రాజెక్టు పేరిట వేలాది ఎకరాల భూముల్ని కోల్పోయిన బాధితులకు చట్ట ప్రకారం పరిహారం, 120 గజాల ప్లాట్స్, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులకు పునరావాసం కల్పించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగ్ళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముందు స్థానిక పీఎస్ఆర్ గార్డెన్ నుండి వేలాది మందితో కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ధర్నానుద్దేశించి మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతంలో ఎకరం భూమి ధర రూ.50 లక్షలకు పైనే పలుకుతుందని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్జ్ కోసం తీసుకుంటున్న భూములకు కేవలం ఎకరాలకు రూ.15 లక్షల పరిహారమే ఇస్తుందన్నారు. పేదల రైతుల భూముల్ని తక్కువ పరిహారంతోనే లాక్కోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రజా పాలన జపం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల జహీరాబాద్ ప్రాంతంలో పర్యటనకొచ్చి వేలాది ఎకరాల భూముల్ని కోల్పోతున్న రైతుల గురించి కనీస ప్రస్తావన చేయకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. పైగా ప్రజలు, రైతులు, ప్రజల కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) నాయకుల్ని అరెస్టు చేసి నిర్బంధించారని, ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఎర్ర జెండా పుట్టిందే పేదలు,



శ్రామిక జనం కోసం అని, కూలీలు, రైతులు, కార్మికులు కోసం నికరంగా పోరాడుతుందన్నారు. రాష్ట్రం, దేశంలో పరిపాలన చేసిన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి పార్టీలన్నీ ధన వంతులు, కార్పొరేట్లు, దోపిడీ శక్తుల కోసం పని చేయడం తప్ప పేదల గ్గురించి పని చేసిన చరిత్ర లేదన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మార్కెట్ ధరపై మూడిరతల నష్టపరిహారం చెల్లించాలన్నారు. నిమ్జ్‌లో మాత్రమే రూ.15 లక్షలే ఇస్తున్నారని గుర్తు చేశారు. జహీరాబాద్ ప్రాంతంలో ఎకరం ధర రూ.50 లక్షలున్నందున నిమ్జ్ కోసం సేకరిస్తున్న భూములకు ఎకరాలకు కోటిన్నర పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బాధిత రైతులకు ప్రతి ఎకరాలకు 120 గజాల ప్లాట్ కూడా ఇవ్వాలన్నారు. రైతులతో పాటు భూముల్లేని వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు సైతం ఉపాధిని కోల్పోతున్నందున వారందరికి కూడా పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. వీటిని పరిష్కరించకుండా భూముల్లోకి పారిశ్రామిక వేత్తలనే కాదు స్వయాన సీఎం రేవంత్‌రెడ్డి వచ్చినా అడుగుపెట్టనీయమని హెచ్చరించారు. లగ్గచర్ల, ముచ్చర భూ సేకరణలో మూడిరతల పరిహారంతో పాటు అదనంగా ఎకరాలకు 120 గజాలా ప్లాట్స్ ఇస్తున్న ప్రభుత్వం నిమ్జ్ బాధితులకు మాత్రం ఎందుకు ఇవ్వడంలేదో చెప్పాలని ప్రశ్నించారు. అక్కడో న్యాయం ఇక్కడో న్యాయం అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరించడం అప్రజాస్వామికమన్నారు.

# ప్రజారోగ్య రక్షణే లక్ష్యం

**ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్**



**మెదక్ (ప్రజాజ్యోతి), 27 మే:** మెదక్, రామయంపేట్ మున్సిపాలిటీల అభివృద్ధి, ప్రజారోగ్య రక్షణ శానిటేషన్ లో భాగంగా పటిష్ట కార్యచరణ ప్రణాళిక ద్వారా చర్యలు చేపడుతున్నట్లు మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ మెదక్ ,రామయంపేట్ మున్సిపాలిటీల పటిష్ట పర్యవేక్షణకు మెదక్ ఆర్డీవో రమాదేవి కు ప్రత్యేక బాధ్యతలు అప్పగించడం జరిగిందని తెలిపారు. మెదక్ నియోజకవర్గంలో వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టామని చెప్పారు. ప్రజలకు కీటక జనిత వ్యాధులు, మలేరియా, డెంగ్యూ విష జ్వరాలు ప్రజలకు సోకకుండా ఉండేందుకు మెదక్, రామాయంపేట మున్సిపాలిటీలు శానిటేషన్ లో భాగంగా పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు ద్వారా ముందుకు పోతున్నామన్నారు.

# టీడీపీ కి పూర్వ వైభవం తీసుకొస్తాం

**మహానాడు లో ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లేష్ గౌడ్**



**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 27 :** మెదక్ జిల్లా లొ టీడీపీ కి పూర్వ వైభవం తీసుకొస్తామని మెదక్ పార్లమెంట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఎండబెట్ల మల్లేశం గౌడ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడపలొ జరుగుతున్న మహానాడులో టీడీపీ నాయకులు మెదక్ పార్లమెంట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఎండబెట్ల మల్లేశం గౌడ్, సిద్దిపేట నియోజక వర్గం ఇంచార్జి పాశికంటి సత్య నారాయణ, గజ్వేల్ ఇంచార్జ్ రమేష్ గుప్తా, మరియు టీడీపీ నాయ కులు పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో చంద్రబాబు నాయకత్వంలో తెలంగాణాలో టీడీపీ పూర్వవైభవం తీసుకురావడానికి మావంతు కృషి చేస్తామన్నారు. మరియు ఎన్టీఆర్ 102 వ జయంతి ఉత్సవాలకు పెద్ద ఎత్తున కార్యకర్తలు శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.

# 13,00,000 పలికిన వేలం పాట

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే27:** శ్రీ సహకార ఆంజనేయ స్వామి వారి దేవస్థానము చాకరిమెట్లలో కొబ్బరికాయలు,పూజ సామాగ్రి ఒక సంవత్సరంనకు అమ్ముకొనుటకు (విక్రయించుకొనుటకు) బహిరంగ వేలము నిర్వహించగా చిన్నగొట్టిముక్కల గ్రామానికి చెందిన పాత్లోత్ హరిసింగ్ రూ. 13,00,000/- లకు పాట పాడి దక్కించు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ అంజనేయ శర్మ,కార్యనిర్వహక అధికారి సారా శ్రీనివాస్, ఆలయ అర్చకులు,సిబ్బంది గ్రామస్తులు భక్తులు ఉన్నారు



# బహుజన పోరు పతాకకు ఘనస్వాగతం



**నాగర్ కర్నూల్ : మే 27 ప్రజా జ్యోతి :** బహుజన మేధావి పూలే,అంబేడ్కర్ ఆశయ సాధనకుడు ఆపద అంటే నేనున్నానని వచ్చే ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ జాతీయ అధ్యక్షుడు జెట్టి ధర్మరాజుకు రంగారెడ్డి జిల్లా ఆమనగల్లో కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ మాజీ అధికార ప్రతినిధి ఎంపీ ఫోరమ్ల రాష్ట్ర అధ్యక్షుడు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి ఆధ్వర్యంలో జెట్టి ధర్మరాజు చేసిన సేవలను గుర్తించి జై భీమ్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో కవులు, కళాకారులు, ఉద్యోగులు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బహుజన పోరు పతాకానికి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టపాక మహేందర్ నాథ్ తర్వాత అంతటి ప్రజాదారణ పొందిన ఏకైక వ్యక్తి ధర్మరాజు అని అలాంటి వ్యక్తికి జై భీమ్ అవార్డు రావడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాలపై, అక్రమాలపై,దాడులపై ముందుండి ఎదుర్కొన్న వ్యక్తి జట్టి ధర్మరాజని ఎవరికైనా ఆపద వస్తే నేనున్నాను అనే మానవతావాది అంబేద్కర్ ఇజం మరో పక్క విప్లవాన్ని బోధిస్తూ ప్రజలను చైతన్యపరిచి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా వచ్చిన ఆత్మగౌరవ అవార్డే జై భీమ్ అవార్డని వర్ణించారు. సీనియర్ జర్నలిస్టు టి యు డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ జై భీమ్ అవార్డు గ్రహీత జట్టి ధర్మరాజు ఈ ప్రాంతంలో అనేక సేవలు అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నాడని,తాను సంపాదించిన డబ్బుతో ప్రజల అవసరాలకు తీరుస్తూ తన సామాజిక వర్గానికి న్యాయం కోసం ఎస్సీ వర్గీకరణ కోసం ఢిల్లీలో మంద కృష్ణ మాదిగ తో ధర్నా చేసి వర్గీకరణకు సపోర్ట్ చేసిన ఏకైక వ్యక్తి ధర్మరాజు అని అలాంటి వ్యక్తికి ప్రభుత్వం ఏదైనా కార్పొరేషన్ పోస్ట్ ఇచ్చి గౌరవిస్తే ప్రజలకు మరింత సేవలందిస్తాడని అన్నారు. ఒకపక్క ఉద్యోగం మరో పక్క సమాజ సేవకై ఎనలేని కృషిచేసిన జెట్టి ధర్మరాజుకు జై భీమ్ అవార్డు రావడం ఆత్మగౌరవానికి వచ్చిన అవార్డుగా అభివర్ణిస్తూ ఆయన ముందు ముందు సమాజానికి మరింత సేవలు అందించాలని కోరుకుంటున్నాను ఆయన అన్నారు. జై భీమ్ అవార్డు రావడంతో నాపై మరింత బాధ్యత పెరిగినదని భవిష్యత్తులో మరింత సేవలు అందిస్తానని జై భీమ్ అవార్డు గ్రహీత జట్టి ధర్మరాజు అన్నారు. నాపై అభిమానంతో ఈరోజు సన్మానం చేసిన మిత్రులు,శ్రేయోభిలాషులు, కవులు,కళాకారులు,ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నా సేవలను గుర్తించి నాకు అవార్డు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ మాజీ అధికార ప్రతినిధి ఎంపీ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్. ఎంపీ మల్లు రవి కి,జై భీమ్ అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవులు కళాకారులు ప్రజాసంఘాల నాయకులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పట్టణంలో మునిసిపల్ అధికారుల తనిఖీలు

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 27:** మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంగళవారం మున్సిపల్ అధికారులు వాణిజ్య కేంద్రాలలో తనిఖీలు నిర్వహించారు. జిల్లా అధనపు కలెక్టర్ నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిధిలో వివిధ దుకాణాలు, వాణిజ్య సముదాయాలలో మునిసిపల్ అధికారులు తనిఖీ లు చేశారు. నిషేధిత ప్లాస్టిక్ సంచులు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ -2024 ప్రకారం 120 మైక్రాన్స్ కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ విక్రయించే , వినియోగం చేసే వారిపై తనిఖీలు చేశామని శానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి తెలిపారు. న్యూ టౌన్ లో గల హష్మీ బ్రదర్స్ సూపర్ మార్కెట్ లో తనిఖీ చేయగా 183 కిలోల నిషేధిత ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్ సీజ్ చేసినట్లు తెలిపారు, రూ. 15000/... పెనాల్టీ విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లు గురులింగం, వజ్ర కుమార్ రెడ్డి, సానిటరీ జవాన్ లు పాల్గొన్నారు.




# వనమహోత్సవం విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ మే 27 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ):** ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జూన్ మొదటి, లేదా రెండవ వారంలో చేపట్టే వన మహోత్సవం కార్యక్రమానికి అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వన మహోత్సవం కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా 58 లక్షల మొక్కలు లక్ష్యంగా నిర్ణయించి మొక్కలు నాటాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలను భాగస్వామ్యం చేయాలని, మండలాలో లోఅవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆయా శాఖలు మొక్కలు నాటేందుకు సైట్ లు ఎంపిక చేసి టి.జి.ఎఫ్.ఎం.ఎస్. సైట్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. మొక్కల పంపిణీ కోసం నర్సరీలలో సరిపడా మొక్కలు అందుబాటులో ఉంచాలని, పంపిణీ చేసే ప్రతి మొక్కను నాటి కాపాడుకునేలా చూడాలన్నారు. పూర్తి స్థాయి లక్షయానికి అనుగుణంగా జిల్లాలో మొక్కల పెంపకం జరగాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, డి.ఎఫ్. ఓ సత్య నారాయణ, డి.అర్.డి. ఓ నర్సింహులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో స్ప్రింకర్ల పంపిణి

**నాగర్ కర్నూల్, మే 27 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని పెద్ద ముద్దునూర్,మంతటి గ్రామాల్లో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో స్ప్రింక్లర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపల్లి రమణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రక్రియ నిరంతరం అమలులో ఉంటుందని ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో %వాఌా% జగన్,వైస్ ఎంపీపీ జెట్టి నిర్మల,ఎంపీటీసీలు,రైతులు పాల్గొన్నారు.



# శరీర దానానికి ముందుకు వచ్చిన గట్టు సాయి కృష్ణ

**నేటి యువతకు స్ఫూర్తి.. అభినందించిన పలువురు**

**హుస్నాబాద్, మే 27 (ప్రజా జ్యోతి):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని సుభాష్ నగర్ కు చెందిన గట్టు సాయి కృష్ణ 30వ జన్మదినం సందర్భంగా తన మరణానంతరం కాకతీయ మెడికల్ కళాశాలకు తన శరీర దానానికి అంగీకరిస్తూ అంగీకార పత్రాన్ని తెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల సంఘం సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య కు మంగళవారం ఉదయం 10గంటలకు అందజేశారు. ఈ సందర్భంగా గట్టు సాయి కృష్ణ మాట్లాడుతూ వైద్య విద్యార్థుల పరిశోధన కోసం తన మరణానంతరం శరీర, అవయవదానానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల సంఘం సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ మరణానంతరం నేత్ర, అవయవ, శరీర దానానికి ముందుకు రావాలని కోరారు. ప్రతి సంవత్సరం ఎంతోమంది వైద్య విద్యార్థులు పార్థీవదేహాల కొరతతో తమ పరిశోధన కొనసాగించ లేకపోతున్నారని అందుకు ప్రతి ఒక్కరూ నేత్ర, అవయవ, శరీర దానం పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. తన మరణానంతరం నేత్ర, అవయవ, శరీర దానానికి ముందుకు వచ్చిన సాయికృష్ణ ను తెలంగాణ నేత్ర అవయవ దాన సంఘం సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు బూట్ల రాజ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రాజేందర్,రాష్ట్ర మాజీ కార్యదర్శి కొయ్యడ కొమురయ్య, పట్టణ శాఖ అధ్యక్షులు వంగ రాజులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పెట్టుబడి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపన చేసిన రోడ్ పనులు వెంటనే ప్రారంభించాలి

**హుస్నాబాద్, మే 27 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని ప్రతి వార్డులో సిసి రోడ్ పనులకు శంకుస్థాపనలు చేసి నెలలు గడుస్తున్నా పనులు కొద్దీ మేరకు ప్రారంభించారని ఇంకా కొన్ని వార్డు లలో రోడ్ పనులు ప్రారంభం కాలేదని శంకుస్థాపన చేసిన రోడ్ పనులు వెంటనే



ప్రారంభించాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో కొన్ని వార్డుల్లో గతంలో వేసిన సిసి రోడ్ మొత్తం చెడి పోయి గంతలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే శంకుస్థాపనలు చేసి ఆగివున్న సిసి రోడ్ పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక జిల్లా లో ఆద్య మొదటి స్థానం

**నర్వ మే 27 ప్రజా జ్యోతి :** అండర్ 8 విభాగంలో టెన్నిస్ బాల్ త్రో (స్టాండింగ్ ) రాష్ట్ర స్థాయి స్టాండింగ్ బ్రాడ్ జంప్ పోటీలకు నర్వ మండలం రాయికోడ్ గ్రామానికి చెందిన మల్లన్ కోడ్ ఆద్య ఎంపిక కావడం జరిగిందని నారాయణ పేట్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమణ తెలిపారు.మల్లన్ కోడ్ ఆద్య అండర్ 8 విభాగంలో టెన్నిస్ బాల్ త్రో (స్టాండింగ్ )గేమ్ లో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయింది. అదేవిధంగా స్టాండింగ్ బ్రాడ్ జంప్ గేమ్ లో జిల్లా స్థాయిలో రెండో స్థానంలో నిలిచిందన్నారు.11 వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ ఎంపికలో భాగంగా నారాయణ పేట జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించిన అండర్ 8,అండర్ 10,అండర్ 12 ల విభాగంలో బాలబాలికలకు రన్నింగ్,టెన్నిస్ బాల్ త్రో (స్టాండింగ్ ),స్టాండింగ్ బ్రాడ్ జంప్,లాంగ్ జంప్,కిడ్స్ జావెలిన్ త్రో,షాట్ పుట్ మొదలైన గేమ్స్ లో జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది అభినందనీయం అన్నారు.ఈ పోటీలలో 120 మంది విద్యార్థులు పాల్గొనగా 25 మంది రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు.జూన్ 1వ తేదీన సికింద్రాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో మల్లన్ కోడ్ ఆద్య తో పాటు



ప్రతిభ కనబర్చిన విద్యార్థులు పాల్గొంటారని నారాయణ పేట్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమణ తెలిపారు. పోటీలకు ముఖ్య అతిథిగా నారాయణ పేట ఎస్పై వెంకటేశ్వర్లు హాజరై పోటీలను ప్రారంభించారు.అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి మెరిట్ సర్టిఫికెట్స్, మెడల్స్ ను అందజేయడం జరిగింది. ఆద్య చిన్న వయసులోనే జిల్లాలో మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు తోటి స్నేహితులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా కోచ్ హారిక దేవి, అథ్లెటిక్స్ కోచ్ జగదీశ్, పి.ఇ.టిలు రమేష్ మహేష్, జి.త్రివేణి, మణి, భాస్కర్, సత్యం, రాఘవేందర్, సాయికుమార్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచులు ముందస్తు అరెస్టులు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 27:** తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ బిల్లులు పెండింగ్లో ఉండడంతో అట్టు బిల్లులను చెల్లించాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి కి సర్పంచ్ సంఘ అధ్యక్షులు పిలుపునివ్వడంతో 28వ తేదిన ఉదయాన్నే బయలుదేరుతారు అన్న ఆలోచనతో అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలంలో దర్నాకు వెల్తారన్న సందేహంతో ఉండవెల్లి మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఉండవెల్లి మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు, కంచుపాడు మాజీ సర్పంచ్ శేషన్ గౌడ్ మాట్లాడుతూ..పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం ఇబ్బందులు పెడుతున్నదని ఆరోపించారు.అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేస్తే మా గ్రామ



పంచాయతీ బిల్లులో మాకు రావాలని ముఖ్యమంత్రి ఇంటి ముట్టడి చేయాలని ఆలోచనతో మేము వెళ్లడం తప్పు బిల్లులు విడుదల చేయాలని కోరడం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు.ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**గుర్జకుంటకు డబుల్ బీటీ రోడ్డు నిర్మించాలి**

**సీపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్**

**చేర్యాల మే27(ప్రజాజ్యోతి):** ప్రభుత్వం పేదలకు అందించే సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని సీపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం గుర్జకుంటలో నిర్వహించిన సీపిఐ గ్రామ శాఖ 2వ మహాసభకు నంగి కనకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అందె అశోక్ హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలకు సిబిల్ స్కోర్, నాలుగు చక్రాల వాహనాలు వంటి నిబంధనలు తొలగించి ఎలాంటి షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గుర్జకుంట గ్రామంలో రోడ్డు పూర్తిగా ధ్వంసమై ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని డబల్ బీటీ రోడ్డు మంజూరు చేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీకి పూర్వవైభవం తీసుకురావడం కోసం పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

గ్రామ కార్యదర్శిగా నంగి కనకయ్య, సహాయ కార్యదర్శులుగా




బస్వరాజు నర్సయ్య, నంగి సత్తయ్య, కోశాధికారిగా బొమ్మ అయిలయ్య, సోషల్ మీడియా అధ్యక్షులుగా శనిగరం శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా నంగి అనీల్, కార్యవర్గ సభ్యులుగా శెట్టె రాములు, నంగి సిద్దయ్య, బొమ్మ అశోక్, నంగి సత్తయ్య 11మంది ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యదర్శి కనకయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, పాల్గొన్నారు.



## బేగంపేట్ ఎల్కల్ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుకు వినతి పత్రం అందజేత

**రాయపోల్ మే 27 ప్రజా జ్యోతి:** రాయపోల్ బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కు వినతి పత్రం అందజేశారు రాయపోల్ మండల లోని గుర్రాల సోఫా, వడ్డేపల్లి దొడ్లపల్లి అప్పయ్యపల్లి బేగంపేట నర్సంపల్లి నాచారం వరకు ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా ధ్వంసమై గుంతల మయంగా దీనికి నిధులు మంజూరు చేయించి రోడ్డు మరమతులను చేపట్టాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుకు వినతి పత్రం అందజేశారు బేగంపేట యెల్కల్ బంగ్లావెంకటపూర్ వరకు ప్రధానమంత్రి సడక్ యోజన కింద ఈ రోడ్డుకి నిధులు మంజూరైన ఈ రోడ్డు కాంటాక్ట్ అయ్యి ఉన్నది కావున పనులను వెంటనే ప్రారంభించే విధంగా చూడాలని మనవి.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ మండల అధ్యక్షులు మాదాసు వెంకట్ గౌడ్ రాజా గౌడ్ ప్రధాన కార్యదర్శి నీల స్వామి వెంకట్ గౌడ్ తిగుళ్ల చంద్రం రామాంజనేయులు,వంకారి అమర్, బయ్యారం నర్సా గౌడ్ తెగుళ్ల నాగరాజు బయ్యారం కృష్ణ గౌడ్ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి కూలీ మృతి

**పనికి వెళ్లి వస్తుండగా కుప్పకూలిన వ్యక్తి యాలాల మండలం తిమ్మాయిపల్లి లో ఘటన**

**యాలాల్ మే 27 ప్రజా జ్యోతి** ఉపాధి పనులకు వెళ్లిన ఓ కూలి కుప్పకూలి కిందపడి మృతి చెందాడు సంఘటన తాండూరు నియోజకవర్గం యాలాల మండలం చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన ప్రాథమిక సమాచారం మేరకు మండలంలోని తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన అన్నారం హనుమంతు (38 ) మంగళవారం ఉదయం గ్రామంలో జరిగే ఉపాధి పనులకు వెళ్లాడు పనులు ముగించుకొని తిరిగి వస్తున్నగా అకస్మతగా కింద పడిపోయాడు గమనించిన స్థానికులు తాండూరులో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పరిశీలించిన వైద్యులు అప్పటికే హనుమంతు మృతి చెందినట్లు నిర్ణయించారు అయితే హనుమంతు గుండెపోటు రావడంతో మృతి చెందినట్లుగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు జరిగిన సంఘటనపై యాలాల్ పోలీసులు ఆశ్రయించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



# మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి అవగాహన

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు**

**మహిళల రక్షణకు పెద్దపీట: ఏఎస్ఐ మణెమ్మ**

**హుస్నాబాద్, మే 27 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కార్మికులకు వద్దకు వెళ్లి మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, సోషల్ మీడియా గురించి, జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి, అపరిచిత వ్యక్తుల గురించి, సామాజిక రుగ్మతల గురించి ఏఎస్ఐ మణెమ్మ హుస్నాబాద్ షీటీమ్ బృందం తోకలిసి ఆహ్వాన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వాట్సప్ కు వచ్చే ఎలాంటి లింకులు ఓపెన్ చేయవద్దన్నారు. ఎవరైనా బ్యాంకు అధికారులని మాట్లాడితే బ్యాంకు ఎకౌంటు డీటెయిల్స్ ఎవరికీ తెలుపవద్దని చాలా జాగ్రత్తగా ఉండాలి అనుకోకుండా ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 ఫిర్యాదు చెయ్యాలన్నారు. ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలన్నారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దన్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇది ఇస్తాము అది ఇస్తాము కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయి అని మోసం చేసేవారు ఉంటారు జాగ్రత్తగా ఉండాలన్నారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత అన్నారు. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు



పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు. సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. పిల్లలను వేసవికాలం అయినందున ఎటుపడితే అటు మరియు ఈతకు పంపవద్దని సూచించారు. రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుంది జాగ్రత్త పడాలి మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన వారిలో హెడ్ కానిస్టేబుల్ శంకర్, హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు ఉన్నారు.

## అల్లాపూర్ పల్లె దవఖానాలో వైద్య పరీక్షలు

**-టీబీ ముక్త్ భారత్ అభియాన్ పై గ్రామ ప్రజలకు అవగాహన**

**-ఆరోగ్యానికి హానికరమైన అలవాట్లు మానుకోవాలి**

**-జినుగూర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రసీదు**

**తాండూర్ మే 27 ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అల్లాపూర్ పల్లె దవఖానలో డాక్టర్ కల్పన ఆధ్వర్యంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జిన్గూర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రషీద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రషీద్ మాట్లాడుతూ రక్తపోటు, హెచ్ఐవి, ఓల్డ్ టీబీ, మధుమేహం వంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకుగాను ఆల్కహాల్, దూమపానం, వంటి తదితర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలు టీబీ లక్షణాలున్నట్లు గుర్తించిన వ్యక్తులకు ప్రత్యేకంగా పరీక్షా నిర్వహించి నిర్ధారణ చేయడం జరుగుతుందని చెప్పారు. అట్టి పరీక్షలలో వ్యాధి ఉన్నట్లు వైద్యులు నిర్ధారణ చేసిన అనంతరం రోగులకు 6 నెలల వరకు ఉచితంగ మందులు అందించడంతో పాటు నెలకు రూ 1000 రూపాయలు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. టిబి లక్షణాలు ఉన్న రోగులు ఎవరు కూడా భయపడాల్సిన అవసరం లేదన్నారు. వైద్యుల సూచనల మేరకు సమయానికిమందులు వాడి తగు జాగ్రత్తలు తీసు కుంటే పూర్తిగా తగ్గిపోతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల సూపర్వైజర్ నీలమ్మ, అల్లాపూర్ పల్లె దవాఖాన వైద్యురాలు కల్పనా, ఏఎన్ఎం నర్మద, ఎన్జీవో సూపర్వైజర్ హర్షవర్ధన్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ ఎం సత్యనా రాయణ, ఆశ కార్యకర్తలు అనంతలక్ష్మి, వెంకటమ్మ, నాగమణి, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## శని జయంతి పురస్కరించుకుని ఎంకతల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ శంకర భారత్ మహారాజ్ ఆశ్రమం శ్రీ శనేశ్వర స్వామి

**మోమిన్ పెట్ మే 27 (ప్రజా జ్యోతి) :** దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక తైలాభిషేకాలు జరిగాయి.శని జయంతి పురస్కరించుకుని ఆలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో అన్న దాత విఘ్నేశ్వర్ గౌడ్,కార్య నిర్వాహన అధికారి వి.నరేంద ర, ఆలయ మాజి చైర్మన్ పి మహిపాల్ రెడ్డి, మర్పల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పి.శ్రీకాంత్ గౌడ్, వెంకటేశం, చిలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, బొడ్డు పాపి రెడ్డి, మరియు అలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నిరుద్యోగులు జాబ్ మేలకు తరలి రండి



**బషీరాబాద్ మే 27 ప్రజా జ్యోతి :** తాండూర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు గొప్ప సువర్ణ అవకాశం గా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో ఈనెల 29న ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకు జరిగే మెగా జాబ్ మేళాను తాండూర్ నియోజకవర్గం నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగంచేసుకోవాలని సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాను తెలంగాణ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ (ఈ జీ ఎం ఎం) సహకారంతో 50 కంపెనీలతో దాదాపుగా పది వేల ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో విద్యా అర్హతగా పది,ఇంటర్,డిగ్రీ , పీజీ, బిటెక్ చదువుకున్న నిరుద్యోగులకు మార్కెటింగ్, ఐటీ, బ్యాంకింగ్, నర్సింగ్ తదితర రంగాలలో ఉద్యోగం కల్పిస్తారని తెలియజేశారు. ఈ అవకాశంతో నిరుద్యోగులు ఆయా రంగాలలో ఉద్యోగం పొంది ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. ఈ మంచి అవకాశాన్ని తాండూర్ నియోజకవర్గం లో నాలుగు మండలాల్లో యువత ముందుకు వచ్చి వారికి వచ్చిన అవకాశాన్ని వదులుకోవద్దని సూచించారు. ఇట్టి జాబ్ మేళా నిర్వహించిన తాండూర్ ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అని సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పదవులకు రంగం సిద్ధం

తాండూర్ మే 27 ప్రజా జ్యోతి :- కాంగ్రెస్ పార్టీ సంస్థ గత ఎన్నికలకు రంగం సిద్ధం చేసినట్లు కనిపిస్తుంది. దీంతో తాండూరు మండలంలో పార్టీ అధ్యక్ష పదవి మార్పు ఖాయమని పలువురు చర్చించుకుంటున్నారు. అధ్యక్ష పదవితో పాటు కార్యవర్గాన్ని ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన పార్టీ అధిష్ఠానం పార్టీ పదవుల కోసం 2017 సంవత్సరం కంటే ముందు నుండి పార్టీలో క్రియాశీలకంగా ఉన్న కార్యకర్తలకే అధ్యక్ష పదవిని ఇచ్చే అవకాశం ఉందని చెప్పడంతో ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు అవకాశం కల్పించింది. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక కార్యాచరణతో కార్యకర్తలకు పలు సూచనలు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం పార్టీ మండల అధ్యక్షుల ఎన్నికలపై అధిష్ఠానం దృష్టి కేంద్రీకరించింది . వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి మండలంలో నూతన కమిటీలను ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. దీంతో పార్టీలో పని చేస్తున్నా కార్యకర్తల్లో ఆశలు చిగురించాయి ఉన్నటువంటి పార్టీ అధ్యక్షుడు కొన్ని నియమాలు ముందు ఉంచడంతో పార్టీ పదవులకు పోటీ తగ్గినట్లు కనిపించింది. 2017 సంవత్సరం నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కంగా పని చేసిన కార్యకర్తలకే అధ్యక్ష పదవి ఇస్తామని అధిష్ఠానం తేల్చి చెప్పడంతో తాండూర్ మండలంలో పార్టీ అధ్యక్ష పదవికి నలుగురి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తుంది. అందులో ప్రస్తుత పార్టీ అధ్యక్షుడు జన్నె నాగప్ప, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాజ్ కుమార్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జగదీష్, పురుషోత్తం రెడ్డిల పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. వీరిలో కరన్ కోట్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాజ్కుమార్, వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పట్లోళ్ళ పురుషోత్తంరెడ్డి, మిట్ట బాసుపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు జగదీష్ లు అధ్యక్ష పదవిలో కోసం దరఖాస్తు చేసు కున్నట్లు తెలుస్తోంది. గౌతాపూర్ గ్రామం బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి జన్నె నాగప్ప ప్రస్తుతం తాండూర్ మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు ఎన్నికలు నిర్వహించిన తనకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు.

# సేవా దృక్పథంతో రోగులకు వైద్యం అందించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, మే 27(ప్రజా జ్యోతి):** సేవా దృక్పథంతో రోగులకు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆసుపత్రి నిర్వహణ, మౌలిక వసతులు కల్పన తదితర అంశాలపై వైద్య అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆసుపత్రి నిర్వహణ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వం ఆసుపత్రిలో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రోగులకు సౌకర్యవంతంగా ఉండేలా కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆహ్లాదంగా ఉండే విధంగా ఆవరణలో మంచి మొక్కలతో సుందరీకరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి బ్లాక్ లో అందుబాటులో ఉండే వివిధ విభాగాల వైద్యుల వివరాల సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. చిన్న చిన్న సమస్యలతో రోగులకు అసౌకర్యం కల్పించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో కావలసిన సౌకర్యాలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులలో బ్లాక్ ల వారీగా ప్రతి గదికి (సంఖ్య) నంబరింగ్ చేయాలని కలెక్టర్ అధికారులు సూచించారు. ఆస్పత్రుల్లో గోడల పైన పోస్టర్లను ప్రదర్శించకుండా ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారుల సూచించారు. పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఉన్న మార్చురీ (శవాల గది) ని విస్తీర్ణం చేసి మరమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ ఇఇ ఉమేష్ ను ఆదేశించారు. ఏరియా ఆసుపత్రికి పూర్తిగా శుభ్రం చేసి వైట్ వాష్ చేయించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రిలోని పరిసరాలను అదేవిధంగా వివిధ విభాగాల గదులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ తో పాటు వైద్య కళాశాల ప్రిన్సిపల్ మల్లిఖార్జున్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామచందర్ రావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆనంద్, వైద్య అధికారులు ఉన్నారు.

## రేపు తాండూరులో నిర్వహించే జాబ్ మేళాను విజయవంతం చేయాలి



**వికారాబాద్ ప్రతినిధి మే 27(ప్రజా జ్యోతి):** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 29న తాండూరులో నిర్వహించే జాబ్ మేళాను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఈనెల 29న తాండూర్ లో నిర్వహించే జాబ్ మేళా పై తాండూరు శాసన సభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి తో కలిసి జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో ఉపాధి కల్పన మరియు మార్కెటింగ్ మిషన్ (ఇజీఎంఎం) ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ను నిర్వహించడం జరుగుతుందన్నారు. 52 పారిశ్రామిక రంగాల్లో 11 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. తాండూర్ లో నిర్వహించే జాబ్ మేళాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని జాబ్ మేళాకు విచ్చేసే నిరుద్యోగులకు మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. తాండూరు శాసన సభ్యులు బి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంకల్పం మేరకు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో తాండూర్ లోని వినాయక కన్వెన్షన్ నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతకు సమాచారాన్ని చేర వేసేందుకు అధికారుల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ఇలాంటి జాబ్ మేళాల ద్వారా మంచి అవకాశాలు కల్పించే వారమవుతామని ఆయన అన్నారు. జాబ్ మేళాలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా స్టాళ్లను ఏర్పాటు చేసి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమన్వయ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, ఇజీఎంఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణన్, జెడిఎం సతీష్, తాండూర్ సిడిపిఓ శ్రీలత, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, ఎంపీడీవోలు, ఎంపిఓలు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్న పోలీసులు

**తాండూర్ మే 27ప్రజా జ్యోతి:** తాండూర్ మండలం వీర్శెట్టిపల్లి గ్రామ శివార్లోని కాగ్న నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ తో పాటు డ్రైవర్ పరుశురాం ను కరన్ కోట్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వం ద్వారా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేయుచున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి పరిశీలించిన పోలీసులకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ తాండూర్ మండలం గోనూర్ గేటు వద్ద వెళుతుండగా ఇసుక తరలించేందుకు ఎలాంటి పత్రాలు ఉన్నాయని పరిశీలించిన పోలీసులకు అట్ ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి పోలీస్ స్టేషన్కు తరలించామని చెప్పారు. అట్టి ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 34ఏ 9307 ట్రాక్టర్ తో పాటుగా ట్రాక్టర్ యజమాని డ్రైవర్ వీర్శెట్టిపల్లి గ్రామానికి చెందినటువంటి పరుశురాంపైన కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అనవసరంగా అక్రమ ఇసుక తరలింపుకు పాల్పడి కటకటాల్కకి వెళ్లకూడదని హెచ్చరించారు.

## తారు రోడ్డుకు అడ్డంకిగా నాపరాతి వ్యర్థాలు

**-అడ్డుకున్న స్థానికులు**

**తాండూర్ మే 27 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన లింక్ రోడ్డును తారు రోడ్డుగా మార్చేందుకు నిధులు విడుదల చేసింది. దీంతో సదరు కాంట్రాక్టర్ తాండూరు మండలం అల్లాపూర్ గ్రామ శివారు నుండి సిరిగిరిపేట గ్రామం వరకు తారు రోడ్డు నిర్మించేందుకు కంకర పనులు పూర్తి చేశారు. తదుపరి తారు రోడ్డ నిర్మిస్తారు అనుకున్న స్థానికులకు రోడ్డుకు ఇరువైపులా నాపరాతి వ్యర్థాలు వేయడం కన్పించింది. దీంతో ఏమీ అర్థంకాని పరిస్థితులు కనిపించడంతో రోడ్డు నిర్మించకుండానే రోడ్డుకు ఇరువైపులా నాపరాతి వ్యర్థాలు ఎందుకు వేస్తున్నారంటూ అడ్డుకున్నారు. కంకర పనులు పూర్తి అయినప్పటికీ లింకు రోడ్డుకు కంకర రోడ్డు పనులు పూర్తి అయినప్పటికీ తారు రోడ్డు నిర్మించకపోగా రాకపోకలకు ఇబ్బందిని కలిగించే విధంగా నాపరాతి వ్యర్థాలు వేయడంతో గ్రామస్తులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు చెప్పారు.